నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 14 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ప్రతీ గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలతో పని చేయించాలి

డీఆర్డీఓ పీడీ జయదేవ్ ఆర్య సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో సుమారు 50 మంది కూలీలను ఏర్పాటుచేసి పనులు చేయించాలని జిల్లా డీఆర్డీఓ పీడీ జయదేవ్ ఆర్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ కార్యలయంలో పీడీ ఒబులేసుతో కలిసి పంచాయతీ కార్యదర్శులతో డీఆర్డీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న నర్సరీలు, హర్టికల్చర్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రత గ్రామాలుగా కొనసాగించాలని తెలిపారు. ఎంపీడీఓ దమ్మని రాము, ఈజీఎస్ ఏఈ రాజబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి



నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్‌లో ఈ నెల15న నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. శుక్రవారం మంచినీళ్ల బండ, కేశవాపూర్, గండిపల్లి, రామవరం, గోవర్ధనగిరి, రేగొండ, మల్చేరు తండా, పోతారం(జె) గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రథసారథి సీఎం కేసీఆర్ మొదటిసారి పాల్గొనే ప్రజా ఆశీర్వాద సభను అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, ఇతర పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెసరి సాంబరాజు, ఎంపీటీసీలు రవీందర్, శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న కండక్టర్ మృతి


(ఫైల్)

నవతెలంగాణ-జోగిపేట

వారం రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన ఆర్టీసీ కండక్టర్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేట పట్టణానికి చెందిన పూలబోయిన నాగేశ్వర్ గతంలో ఆర్టీసీ సమ్మెలో భాగంగా మృతి చెందాడు. దీంతో ఆయన కుమారుడు సాయితేజ (25)కు ఆర్టీసీ కండక్టర్‌గా ఉద్యోగం లభించింది. ప్రస్తుతం అతడు నర్సాపూర్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే వారం రోజుల క్రితం డిపో ఎదుట పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని సాయితేజ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో ఆయన్ను హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా పరిస్థితి విషమించి గురువారం రాత్రి సాయితేజ మృతి చెందాడు. పోస్టుమార్టం పూర్తి అయిన తర్వాత మృతదేహాన్ని జోగిపేటకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలో పట్టణానికి చెందిన కులస్తులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఆర్టీసీ పక్షాన ఆర్థిక సహాయం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

కర్ణాటక ఐటి దాడుల్లో.. కాంగ్రెస్ నోట్ల కట్టలు

- రూ.42 కోట్ల అవినీతి సొమ్ము గుర్తింపు
- తెలంగాణ ట్యాక్స్ పేరిట వసూళ్లు చేస్తున్న కర్ణాటక ప్రభుత్వం
- ఎవరెన్ని కుట్రలు పన్నినా గెలుపు బీఆర్ఎస్‌దే
- కాంగ్రెస్‌పై మంత్రి హరీశ్‌రావు విమర్శలు



నవతెలంగాణ-మెదక్

కర్ణాటకలో జరిగిన ఐటి దాడుల్లో తెలంగాణకు తరలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నోట్ల కట్టలను గుర్తించడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బెంగళూరు ఐటి దాడుల్లో కాంగ్రెస్ నోట్ల కట్టలు బయట పడ్డాయన్నారు. తెలంగాణకు డబ్బులు బదిలీ చేసి.. వచ్చే ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. కర్ణాటకలో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న అంబికాపతి అప్పట్లో 40 శాతం కమిషన్‌కు పని చేసేవారని, ప్రస్తుతం అదే అంబికాపతి 50 శాతం కమిషన్ వసూలు చేసి తెలంగాణ రాష్ట్రానికి బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలోని అంబికపతి- అశ్వత్థామ దంపతుల ఇంట్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన రూ.42 కోట్ల నగదుని ఐటి అధికారులు గుర్తించారన్నారు. ఆ అక్రమ డబ్బులను తెలంగాణకు తరలించేందుకు కాంట్రాక్టర్ల వద్ద నుంచి వసూలు చేసినట్లు తెలుస్తున్నదన్నారు. తెలంగాణలో రూ.1500 కోట్లు ఖర్చు పెట్టి కాంగ్రెస్ దొడ్డి దారిలో గెలవాలని చూస్తున్నదన్నారు. తెలంగాణలో నోటిఫికేషన్ వెలువడినప్పటికీ టిక్కెట్లు ఖరారు చేయని పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నదన్నారు. కాంగ్రెస్ పక్క పార్టీల దిక్కు చూస్తూ కాలం వెళ్లదీస్తున్నదని.. వారికి సగం సీట్లలో అభ్యర్థులే ఖరువయ్యారన్నారు. సోషల్ మీడియాలో గ్లోబల్ ప్రచారం చేసి లబ్ది పొందాలని చూస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ కర్ణాటకలో సంపాదించిన అక్రమ సొమ్ముతో తెలంగాణలో గెలవాలనే కుట్ర చేస్తున్నట్టు ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా గెలుపు బీఆర్ఎస్ దే అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో డబ్బుకు ప్రాధాన్యత ఇస్తూ డబ్బు సంచులతో వచ్చిన వారికి మాత్రమే టిక్కెట్లు ఇస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం, ప్రజలను కాంగ్రెస్ గౌరవించడం లేదని, అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేసి టిక్కెట్లు ఇస్తున్నారని తెలిపారు. అంతకు ముందు యూసుఫ్‌పేటలో మాజీ ఎమ్మెల్యే శశిదర్ రెడ్డి, మెదక్ పట్టణ 5 వార్డు కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాగి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శంకాపూర్‌లో ఎన్నికల నియమావళి ఉల్లంఘన..



నవతెలంగాణ-నార్సింగి

జాతీయ ఎన్నికల సంఘం దేశంలోని ఐదు రాష్ట్రాల సార్వత్రిక ఎన్నికల నోటఫికేషన్ ఈ నెల 9న విడుదల చేసింది. అయితే ఎన్నికల నియమావళి ప్రకారం రాజకీయ పార్టీల వాల్ పోస్టర్లు, పార్టీల ఫ్లెక్సీలు, జెండాలను వెంటనే తొలగించాలి. రాజకీయ నాయకుల విగ్రహాలపై కప్పేయడం, జెండా గద్దెల పై పార్టీ పరమైన రంగుల తొలగించాలి. సార్వజనిక ప్రదేశాలలో నోటిఫికేషన్ విడుదల అయిన 48 గంటల లోపు, వ్యక్తిగత ప్రదేశాలలో 72 గంటల లోపు జరిగిపోవాలి. అలా జరగకపోతే ఎన్నికల నియమావళి ఉల్లంఘన అవుతుంది. మండల పరిధిలోని శంకాపూర్ గ్రామంలో వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు తొలగించి, పార్టీల జెండా గద్దెలను మరిచారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చి 4 రోజుల వుతున్నా గ్రామంలోని ఎనిమిదో వార్డులో కమ్యూనిటీ హాల్ దగ్గర ఉన్న బీఆర్ఎస్ జెండా గద్దె, గ్రామ ప్రధాన రహదారి పై ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెల పై శుక్రవారం ఉదయం వరకు రంగులు వేయడం మరిచారు. సంభందిత అధికారుల నిర్లక్ష్యం పట్ల స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-రాయపోల్

కాంగ్రెస్ పరిపాలనలోనే సంక్షేమం అభివృద్ధి జరిగిందని పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం మంతూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు వీరమైన యాదగిరి, పట్నం యాదగిరి, చల్ల పెంటయ్య, బంగారం నర్సింలు, తొడంగల్ల శివకుమార్, పడిగే నర్సింలు, మన్నె కరుణాకర్, దండు బిక్షపతి, పాల కిషన్ గౌడ్ తోపాటు గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ భూషణ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధే తప్ప రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ దుబ్బాకలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. దుబ్బాకలో ఎల్లవేళలా పార్టీ కార్యకర్తలకు ఇలాంటి కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు రాములు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, మండల సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, రాజిరెడ్డి, మండల యూత్ నాయకులు దయాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజుల ఓట్లు పల్లాకే..

ఏకగ్రీవ తీర్మానం అందజేత

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో ముదిరాజులు జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికే తమ ఓట్లు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటిసి నాచగోని పద్మ వెంకట్ గౌడు, యూత్ మండలాధ్యక్షుడు బడుగు సాయిలు, తదితరులు పాల్గొన్నారు

సీసీరోడ్డు పైనే సీసీరోడ్డు నిర్మాణం

- అడ్డుకున్న గ్రామస్తులు
- పట్టా భూమిల్లో నుంచి రోడ్డు పనులు
- అధికారులు, గ్రామస్తుల మధ్య వాగ్వివాదం





నవతెలంగాణ-కౌడిపల్లి

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి ఇంటి ముందుర పదేండ్ల క్రితమే సీసీరోడ్డు వేసినప్పటికీ.. తాజాగా శుక్రవారం మరోమారు అదే రోడ్డుపై సీసీరోడ్డు వేశారు. గ్రామంలో మొత్తమే రోడ్డు లేని గల్లీలు ఉన్నాయని.. అలాంటిది వేసిన రోడ్డుపైనే మరో మారు రోడ్డు వేయడం ఏంటని గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. పంచాయతీ ఏఈ అక్కడే ఉండి పనులను చేయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా గ్రామానికి చెందిన శమకూరి నర్సింలు, ఎల్లయ్యలకు 382 సర్వే నెంబర్‌లో మూడెకరాల 26 గుంటల పట్టా పొలం ఉన్నది. తాతల కాలం నుంచి వారు సాగు చేస్తున్నారు. అయితే తమ పట్టా భూమిలో నుంచి ప్రస్తుతం సీసీరోడ్డు వేస్తున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. వరి పొలంలో మురికి కాలువ వేస్తూ పంటను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేందని ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకుని వర్గం దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ మండలాధ్యక్షుడు, ఎంపీటీసీ భర్త తమ పట్టా భూమిలో నుంచి 26గుంటలు దౌర్జన్యంగా లాక్కున్నాడన్నారు.

మాకు ప్రాణ భయం ఉంది : పలువురు గ్రామస్తులు

అధికార పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ భర్త వర్గంతో తమకు ప్రాణభయం ఉన్నదని పలువురు గ్రామస్తులు తెలిపారు. ఏ క్షణంలోనైనా తమను చంపేస్తారని భయంగా ఉన్నదన్నారు. అధికార పార్టీ అండతోనే ఇష్టం వచ్చినట్లు ఘర్షణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 20 ఏండ్లుగా అధికార పార్టీ నాయకులదే పెత్తనం సాగడంతో పేద ప్రజల పట్టా భూములు సైతం లాక్కొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వారి నుంచి మాకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

నవతెలంగాణ-రాయపోల్

దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని అరేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో దుబ్బాక గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో చేపట్టిన ప్రగతిని గడపగడపకు వివరించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ నాయకులు, విద్యార్థి యువత, సోషల్ మీడియా విభాగం ప్రతినిధుల సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ విజయం ఎంతో కీలకమనిన్నారు. గత పదేండ్ల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని, ప్రగతిని, సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతి ఓటరు కు వివరించాల్సిన గురుతర బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. దేశానికి ఆదర్శంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా గెలవాలన్న సంకుచిత బుద్ధితో కాంగ్రెస్ పార్టీ డబ్బులు కట్టలు పంచేందుకు సిద్ధం చేస్తోందని ఆరోపించారు. అవినీతి కాంగ్రెస్ పార్టీ, మతతత్వ బీజేపీ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదన్నారు. ప్రతిపక్షాలు డిపాజిట్ల కోసం పోటీ చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎన్నికల సమయంలో గొడవలు అలజడులు సృష్టించేందుకు ప్రతిపక్ష పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రెచ్చిపోకుండా, సంయమనముతో మెలగాలని కోరారు. శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు.

వాహన తనిఖీల్లో రూ.16 లక్షలు స్వాధీనం







నవతెలంగాణ-జహీరాబాద్, మునిపల్లి

ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలో భాగంగా భారీగా ఆధారాల్లేని నగదు పట్టుబడుతున్నది. శుక్రవారం జరిగిన తనిఖీల్లో భాగంగా జహీరాబాద్ పట్టణంలో రూ.8 లక్షలు, అలాగే జాతీయ రహదారి 65పై రూ.4లక్షలు, మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద మరో రూ.4లక్షల పైచిలుకు డబ్బులకు ఎలాంటి ఆధారల్లేకపోవడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జహీరాబాద్ పట్టణంలో పోలీసుల వాహనాల తనిఖీల్లో ఎలాంటి రశీదు లేని రూ.8.లక్షలను సీజ్ చేసినట్టు జహీరాబాద్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నా మన్నారు. అలాగే మొగుడంపల్లి మండలం లోని మాడ్గి గ్రామ శివారులో గల 65వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బార్డర్ చెక్ పోస్ట్ వద్ద ఒకరి వద్ద నుంచి రూ.3 లక్షలు, మరొకరి దగ్గరి నుంచి లక్ష రూపాయలు మొత్తంగా రూ.4లక్షలను సీజ్ చేసినట్టు చిరాక్‌పల్లి ఎస్సై నరేష్ తెలిపారు.

మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కర్ణాటక బస్సులో ప్రయాణిస్తున్న మహిపాల్ అనే వ్యక్తి వద్ద రసీదు లేని రూ.4లక్షల 432వేల నగదు పట్టుబడింది. దీంతో ఆ నగదును సీజ్ చేశారు. అలాగే టీఎస్01యుసి4969 నెంబర్ గల టెంపో ట్రావెల్స్ వాహనంలో గోవా రాష్ట్రానికి చెందిన సుంకం చెల్లించని 45.7లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ వాహనంలో ప్రయాణిస్తున్న కరీంనగర్‌కు చెందిన 13వ ందిని అదుపులోకి తీసుకొని రూ.10లక్షల విలువ చేసే వాహనాన్ని సీజ్ చేశారు. అదేవిధంగా కర్ణాటక బస్సులో ప్రయాణిస్తున్న రాజప్ప అనే వ్యక్తి వద్ద నుంచి 10.180మిల్లీ లీటర్ల పరిమాణం గల కర్ణాటక మద్యం ప్యాకెట్స్‌ని స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ తనిఖీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సీఐలు మోహన్‌కుమార్, రమేష్‌రెడ్డి, మధుబాబు, ఎస్ఐలు అనిల్ కుమార్, స్వాతి, సిహెచ్ పృథ్వీరాజ్, విశ్వనాథ్, సిబ్బంది అలీం, కరీమ్, సతీష్, మోహన్, అనిల్ కుమార్, శాంత, ప్రభాకర్, రమేష్ తదితరులు ఉన్నారు.



యువకుడి చికిత్సకు ఎంపీపీ సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని నల్తూరు గ్రామానికి చెందిన పురం శ్రీకృష్ణ అనే యువకుడు ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. దీంతో ఆ యువకుడి చికిత్స కోసం జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ రూ.5000 ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, లక్ష్మణ్, రాజు, రాజు, ఆది మల్లేష్, శ్రీకాంత్, అనిల్, శేఖర్, పోచయ్య, భాస్కర్, శివ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి 'దళిత సమ్మిట్'ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రేపు(ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే 'దళిత సమ్మిట్' రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) కార్యకర్తల సమావేశాన్ని సంఘం జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లైనా.. పీడిత వర్గాలైన దళితులకు, గిరిజనులకు, బలహీనవర్గాలు, మైనారిటీ మహిళల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ నెరవేరలేదన్నారు. తిరోగమన భావజాలంతో కలిగిన బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి.. రాజ్యాంగ హక్కులపై దాడిని తీవ్రతరం చేసిందన్నారు. రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం, సామ్యవాదం లాంటి పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించారన్నారు. పౌరుల ప్రజాతంత్ర హక్కులపై బీజేపీ సర్కార్ ఉక్కుపాదం మోపుతున్నదన్నారు. రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నదన్నారు. భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో వివిధ సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నామని.. అందులో భాగంగా రేప చేపట్టబోయే దళిత సమ్మిట్ సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు దత్తు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరికలు..

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ సర్పంచ్ పంచన స్వామి, వార్డు మెంబర్లు బాలస్వామి, భవాని, రాజవ్వ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పంచమి రాజు, ప్రభాకర్, మధు శనివారం నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకలో ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో కోనపూర్ అధ్యక్షులు రమేష్ గౌడ్, నాయకులు అనిల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులకు ప్రాధాన్యత కల్పించాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని ఆ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాయికోటి యాదగిరి అన్నారు. రామచంద్రా పురం పట్టణంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. జనాభా లో అధిక శాతం ఉన్న మున్నూరు కాపులను అన్ని రాజకీయ పార్టీలు పక్కన పెడుతున్నాయన్నారు. ప్రతీసారి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఎన్నికలు పూర్తికాగానే మరచిపోతున్నారన్నారు. మున్నూరు కాపులకు సంక్షేమ పథకాలు, ప్రత్యేక కార్పొరేషన్ రూ.5000 కోట్ల నిధులు కేటాయించాలని, రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో తమ కులానికి సంబంధించి ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల్లో సైతం తమకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇచ్చిన రాజకీయ పార్టీకే తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవన్, నాయకులు విష్ణుమూర్తి, మోహన్, వెంకటేశ్వర్లు, రమణ ప్రసాద్, సూర్యచంద్రరావు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 30న ఖేడ్‌కు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 30న నారాయణఖేడ్ నియోజకవర్గంలో 'సమర శంఖారావం' సభకు బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ రానున్నారని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు కోసం ఖేడ్ పట్టణ శివారులోని పలు ప్రాంతాల్లో స్థలాన్ని ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్, ఎంపీటీసీ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ తదితరులు ఉన్నారు.

కేతకిలో ఢిల్లీ వసంత్ పూజలు



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయంలో శుక్రవారం జాతీయ రైతు సంఘం నేత, ఢిల్లీ వసంత్ జహీరాబాద్, ఝరాసంగం బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ అధికారులు ఘనంగా సన్మానిస్తూ ప్రసాదం అందజేశారు. బీజేపీలో చేరిన అనంతరం మొదటిసారిగా ఝరాసంగం శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకో వడానికి వచ్చిన ఢిల్లీ వసంత్‌కు పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మల్లికార్జున్ పాటిల్, పూల సంతోష్, భాజపా మండల అధ్యక్షులు ఆడివన్న, బీజేవైఎం నాయకులు విశ్వనాథ్, నాయకులు శ్రీనివాస్, సంగమేశ్వర్, అశోక్ యాదవ రెడ్డి స్థానిక నాయకులుపాల్గొన్నారు.

సంగారెడ్డి ఎస్పీగా చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నూతన ఎస్పీగా చెన్నూరి రూపేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన ఎస్పీ రమణకుమార్ స్థానంలో రూపేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు.



బీఆర్ఎస్‌లోకి వావిలాల సర్పంచ్ బృందం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని వావిలాల సర్పంచ్ సుశాంతి నవనీత్ రెడ్డి తన అనుచర గనంతో కలిసి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శాసనమండలి మాజీ ఛైర్మెన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ కుంచాల ప్రభాకర్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి నేతలు పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు

నవతెలంగాణ-జహీరాబాద్

రోటరీ క్లబ్ జహీరాబాద్ మరియు రోటరీ క్లబ్ సెంటన్నియల్ హైదరాబాద్ వారు ప్రముఖ 'స్టార్ హాస్పిటల్' వారి సౌజన్యంతో జహీరాబాద్‌లోని శాంతి నగర్‌లో గల ఆదర్శ విద్యాలయం ప్రాంగణంలో రేపు(ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఉచిత ఆరోగ్యపరీక్ష, క్యాన్సర్ వ్యాధి స్క్రీనింగ్ క్యాంపు (శిబిరం)ఏర్పాటు చేయనున్నట్టు ఆ క్లబ్ కార్యదర్శి ఎన్ఆర్ వెంకటేశం తెలిపారు. జహీరాబాద్ చుట్టుపక్కల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. మన దేశంలో ప్రతీ 9 మందిలో ఒకరికి కాన్సర్ వ్యాధి లక్షణాలు ఉంటాయని.. సరైన సమయంలో గుర్తించి చికిత్స చేయించుకుంటే సులభంగా నయం చేయవచ్చు అన్నారు. కాగా ఈ కార్యక్రమానికి క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మహిపాల్‌రెడ్డి, అధ్యక్షులు సంగ్రామ్‌పాటిల్ తదితరులు హాజరవుతున్నారన్నారు.



రాష్ట్రస్థాయి యోగా పోటీలకు గంగారం విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-కొండాపూర్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేటలోని టీటీసీ భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షణ్ముఖ ప్రియ, సుమతి, రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు పండరీ నాయక్ తెలిపారు. వారు ఈనెల 28, 29, 30 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ కాంతయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ లలిత, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను అభినందించారు.




అభివృద్ధికే పట్టం కట్టాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అన్ని విధాల అభివృద్ధి చేశారని.. కాబట్టి వచ్చే ఎన్నికల్లోనూ మరోమారు అభివృద్ధికే పట్టం కట్టాలని బీఆర్ఎస్ నాయకులు నజీబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన రోడ్ల డివైడర్ల మధ్యలో చెట్ల లైటింగ్ సిస్టంతో మున్సిపాలిటీలో దగాదగా మెరిసిపోతున్నదన్నారు. అలాగే ఖేడ్ పట్టణంలోని ఆక్సిజన్ పార్కులో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ గేమ్స్, పార్కు నిర్మించడం కోసం ఎమ్మెల్యే రూ.60 లక్షలు ఖర్చు చేసినట్టు గుర్తు చేశారు. ఇంటింటికి నల్ల కనెక్షన్, సీసీరోడ్లు, వీధి దీపాలు, బస్తీ దవాఖనాలు, రోడ్డు పక్కన మొక్కలు నాటడం లాంటి ఎన్నో కార్యక్రమాలను ప్రత్యేక చొరవతో ఎమ్మెల్యే చేపట్టారన్నారు. పట్టణంలో 100 పడకలు, 50 పడకల మాతా శిశు ఆసుపత్రి లైబ్రరీ నిర్మాణం చేపట్టి నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాబట్టి వచ్చే ఎన్నికల్లో మరోమారు భూపాల్‌రెడ్డినే ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.

నేడే ఈద్గా మైదానంలో జమైతుల్ ఉలేమా సమావేశం



నవతెలంగాణ-జహీరాబాద్

జమియత్ ఉలేమా హింద్ అధ్యక్షుడు హజ్రత్ మౌలానా సయ్యద్, మహమూద్ అసద్ మదానీ నేడు (శనివారం) జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో నిర్వహించే సభకు హాజరవుతున్నారని ముఫ్తీ అబ్దుల్ సబూర్ ఖాస్మీ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అసర్ నమాజు అనంతరం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సభ జరుతుందన్నారు. హఫీజ్ పీర్ ఖలీఖ్ అహ్మద్ సాబేర్, ప్రధాన కార్యదర్శి జమియత్ ఉలేమా తెలంగాణ, ఆంధ్రాకు చెందిన జమియత్ ఉలేమా తెలంగాణ ప్రత్యేక అతిథిగా ప్రసంగిస్తారన్నారు. ఈ సమావేశంలో అసద్ మదానీ 16 ముఖ్యమైన డిమాండ్లను చారిత్రాత్మకంగా ప్రస్తావిస్తారన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరీ మట్టి.. మేరీ దేశ్



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ కళాశాల విద్యాశాఖ, ఉస్మానియా యూనివర్సిటీ జాతీయ సేవా పథకం వారి ఉత్తర్వుల మేరకు శుక్రవారం జోగిపేట నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) I,II,II,IV యూనిట్ల వారి ఆధ్వర్యంలో 'మేరీ మట్టి మేరీ దేశ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా సేకరించిన మట్టిని కలశములో ఉంచి కళాశాల ప్రిన్సిపాల్ పి.రమేష్ ఆధ్వర్యంలో దేశభక్తి ప్రబోధకరమైన నినాదాలతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వాలంటీర్లతో పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశ సేవకై ముందుకు నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు గోపాల్, అనసూర్య, శ్రీకాంత్, పండరి, కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ పి. అడవి రాజు మరియు ఇతర బోధన బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ సజావుగా జరగాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఎన్నికల నిర్వాహణ సజావుగా జరగాలని.. నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రవీందర్‌రెడ్డికి సూచించారు. సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని, అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌ను, స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ లకు సంబంధించిన ప్రక్రియ సాఫీగా జరిగేలా అవసరమైన ఆయా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగొద్దన్నారు. నిబంధనల మేరకు నడుచు కోవాలని సూచించారు. అనంతరం ఎన్నికలకు సంబం ధించి పోలింగ్ సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేయడానికి అంబేద్కర్ స్టేడియంను,ఈవీఎంలు, వివీ ప్యాట్లు భద్రపరిచేందుకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించి సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రవీందర్ రెడ్డి, సంగారెడ్డి, కంది తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అర్జున్‌నాయక్‌తాండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీల నాయకులు, యువకులకు ఆత్మ కమిటీ ఛైర్మెన్ పెంటారెడ్డి, మండలాధ్యక్షులు తట్టు నారాయణ, ఇప్పేపల్లి సొసైటీ ఛైర్మన్ మర్చందర్, ఎస్టీ సెల్ నాయకులు వీరు రాథోడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గులాబ్ సింగ్, రాథోడ్ మధు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ ఛైర్మెన్ మల్కాపురం శివకుమార్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై, జహీరాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మెన్ తంజీమ్, పార్టీ ఎస్టీ సెల్ నాయకులు వీరు రాథోడ్, నాయకులు ఆకాష్, దేవుజి, మచ్చేందర్, రాథోడ్ శివ జాటోత్ తదితరులు ఉన్నారు.

'ఆరు గ్యారెంటీ'లపై అవగాహన కల్పించాలి

- గడపగడపకు వెళ్లి ప్రజలను చైతన్య పరిచాలి
- కార్యకర్తలకు పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ దిశా నిర్దేశం



నవతెలంగాణ-గుమ్మడిదల

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు వెళ్లి.. ప్రజలకు అవగాహన కల్పించాలని పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గుమ్మడిదల బస్టాండ్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సభలో.. ఆరు గ్యారంటీ పథకాల వాల్ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కీచక పాలన కొనసా గుస్నదని.. సీఎం కేసీఆర్ తన మాటల గారడీతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి లాంటి ఎన్నో హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఇప్పుడు మరోమారు ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని.. ఆ గారడీ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాతపెటాలన్నారు. స్వరాష్ట్ర సాధనలో కనీసం పాల్గొనని గూడెం మహిపాల్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యారని.. కానీ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఎంతోమంది ఉద్యమకారులకు కనీస గౌరవం దక్కలేదన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలోని మేధావులు యువకులు, విద్యావంతులు, ప్రజలు మేల్కొని.. బీఆర్ఎస్‌ను గద్దె దించాలని పిలుపునిచ్చారు. రాక్షస పాలన నుంచి విముక్తి కావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆకాంక్షించారు. అందుకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఆరు గ్యారెంటీ కార్డులను సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం నాగిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన పలువురు యువకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు మహిళలు హారతులతో శ్రీనివాస్‌గౌడ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, టీపీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ నర్సింగ్ రావు, వడ్డె క్రిష్ణ, సుధాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలు నరసింహరెడ్డి, బాలక్రిష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన రాజు పటేల్‌కు సన్మానం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మూడేండ్లుగా సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు పటేల్ డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆర్డీఓ, తహసీల్దార్ సిబ్బంది శుక్రవారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ.. విధి నిర్వాహణలో ఆయన మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ నేపథ్యంల ఆయనకు పదోన్నతి రావడం పట్ల పలు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. విధి నిర్వాహణలో సహకరించిన తహసీల్దార్‌లకు, డిప్యూటీ తహసీల్దార్‌కు, రెవెన్యూ సిబ్బందికి, కంప్యూటర్ ఆపరేటర్లకు రాజు పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సందీప్, ఆర్డిఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆర్ఐ శ్యామ్ రావు, ఈశ్వర్, రామలక్ష్మి, సిబ్బంది అనిల్ రెడ్డి, వాజీ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య సాధనే పీడీఎస్‌యూ లక్ష్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) 50 వసంతాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో స్థానిక ఐబి నుంచి ఓల్డ్ బస్టాండ్ మీదుగా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్ మాట్లాడుతూ.. 1974లో ఏర్పాటైన నుంచి శాస్త్రీయ విద్య సాధనే లక్ష్యంగా విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని పీడీఎస్‌యూ ముందుకు తీసుకు పోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, డివిజన్ నాయకులు సిద్దేశ్వర, సమీ, శివ, ఆకాష్, ఉమెర్, షబ్బీర్, సంతోష్, కలీం, ఆనంద్, టోఫీక్, రిజ్వాన్, శ్రీకాంత్, సిద్ధార్థ్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం అవశ్యం

- జెయింట్ స్టెప్ వ్యవస్థాపకుడు, చీఫ్ మెంటార్ బ్రజ్ కిషోర్ గుప్తా



నవతెలంగాణ-పటాన్‌చెరు

జీవితంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు ధైర్యం అవసరమని, ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, అపజయాలను అవకాశాలుగా మార్చుకోవడం విజయానికి దారితీస్తుందని జెయింట్ స్టెప్ వ్యవస్థాప కుడు, చీఫ్ మెంటార్ బ్రజ్ కిషోర్ గుప్తా అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్‌బీహెచ్)లో 'మిస్టేక్స్ టు మిరాకిల్స్' అనే అంశంపై ఆయన అతిథి ఉపన్యాసం చేశారు. అతను ఎంబీఏ విద్యార్థులకు అనేక తెలివైన కథలు, ప్రేరణాత్మక విషయాలను చెబుతూ వారిని ప్రోత్సహించాడు. ప్రేరణాత్మక అంతర్దృష్టులను అందిస్తూ.. తప్పులను అద్భుతాలుగా మార్చడానికి నిజ జీవిత ఉదాహరణలను చెప్పారు. జీవితంలోని వాస్తవికతలను స్వీకరించి, స్వీయ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులను ప్రేరేపించారు. స్టూడెంట్ ప్లేస్‌మెంట్ కమిటీ సభ్యురాలు నమృతా దేవి స్పందిస్తూ, వనరుల పరిమితులు ఒకరు అనుసరించే అవకాశాలను నిర్దేశించకూడదన్నారు. బ్రజ్ కిషోర్ ఆసక్తికరమైన, వ్యక్తిగత ఉదాహరణలను ఉటంకిస్తూ తప్పులను విజయానికి సోపానాలుగా మార్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థి హేమంత్ అనర్గళంగా ప్రదర్శించడాన్ని అభినందించారు. మరో విద్యార్థిని శరణ్య స్పందిస్తూ జీవితంలో చేసే తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు.డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ప్లేస్‌మెంట్-ఛార్జ్, ఆతిథ్య ఉపన్యాసాన్ని కేవలం వక్త ఉపన్యాసం కాకుండా పరస్పర ఆప్యాయత మరియు ఉత్సాహంతో కూడిన వాతావరణంలో స్వాగతించారు. గీతం బి-స్కూల్ విద్యార్థుల కోసం తన విలువైన సమయాన్ని వెచ్చించినందుకు బ్రజ్ కిషోర్ గుప్తాకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

దామోదర సమక్షంలో కాంగ్రెస్‌లోకి మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-వట్‌పల్లి

ఉమ్మడి రేగోడ్ మండల మాజీ జెడ్పీటీసీ పాపయ్య బీఆర్ఎస్‌ను వీడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ ఛైర్మెన్ దామోదర్ రాజనరసింహ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా మండల పరిధిలోని బూత్కూర్ గ్రామానికి చెందిన పాపయ్య గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లి.. ప్రస్తుతం తిరిగి సొంతగూటికి వచ్చారు. ఈ సందర్భంగా దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధే నేటికీ గ్రామాల్లో కనిపిస్తుంది తప్పా.. బీఆర్ఎస్ అధికారంలోనికి వచ్చిన నాటి నుంచి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. గ్రామ గ్రామాన రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయని.. అయితే కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతోనే పనులు జరగట్లేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. దేవునూర్, పాలడుగు, షాద్నగర్, బూత్కూరు గ్రామాల నుంచి వందకు పైన కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి.. దామోదర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా వచ్చే ఎన్నికల్లో దామోదర గెలుపు కోసం కష్టపడి పనిచేస్తానని పాపయ్య అన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు రమేష్ జోషి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, దిగంబరావు, స్టీఫెన్, విశ్వాసి, సురేష్, ఖర్చు రావు తదితరులు పాల్గొన్నారు.

'మొగుడంపల్లి'ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-జహీరాబాద్

ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గంతో పాటు మొగుడంపల్లి మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపుర్‌లో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామంలో ర్యాలీగా ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు. గ్రామంలోని దుర్గామాత ఆలయాన్ని దర్శించుకున్నారు. అలాగే చర్చిలో ప్రార్థనలు చేసి, శివాజీ మహారాజ్, అంబేద్కర్ విగ్రహాలకు పులమాల వేశారు. ముందుగా ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి వీరతిలకం దిద్దారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. గత పదేండ్లుగా బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ భూములను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సొమ్మును అంతా కక్కించి పేదలకు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్వల రెడ్డి, రాములు యాదవ్, మల్లికార్జునెడ్డి మక్షుత్ బక్కన్న, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో ప్రజాపక్ష నాయకున్ని ఎన్నుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో ప్రజాపక్ష నాయకుని ఎన్నుకోవాలని బీఎస్పీ అందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పారం ప్రకాష్ అన్నారు. అందోల్ మండలంలోని కోడేకల్ గ్రామంలో శుక్రవారం బీఎస్పీ గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. అలాగే వివిధ పార్టీల నుంచి వచ్చిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంతకాలం అందోల్ నియోజకవర్గంలో సరైన బహుజన నాయకుడు లేని కారణంగా బయటికెళ్లి వచ్చిన నాయకులే లోకల్‌గా చలామనవుతూ.. ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకున్నారన్నారు. ఇకపై అలా చెల్లదని అందోల్ నియోజకవర్గం ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ప్రజల బతుకుల మార్పుకు దోహదం పడని స్థానికేతర నాయకులను, దొంగ స్థానిక నినాదం ఇచ్చే నాయకులను ఈ ఎన్నికలలో కచ్చితంగా తమ ఓటుతో తరిమి కొడతారన్నారు. ప్రజల మధ్యకు రాలేకనే తాజా మాజీ ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయ రాజకీయాలు చేస్తున్నారని ప్రజల మధ్య కొచ్చే ధైర్యమే లేదని విమర్శించారు. అందోల్ నియోజ కవర్గంలో బీఎస్పీని ఆదరించి ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ అసెంబ్లీ అధ్యక్షులు పల్లె కుమార్ గౌడ్, నాయకులు ముప్పారం పద్మారావు, కోడేకల్ గ్రామానికి చెందిన బాలు, మణయ్య, దాసు, దయానంద్, కిరణ్, అర్జున్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం గురుకులంలో స్పోర్ట్స్ మీట్



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిల్లాలో గల గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సెవెంత్ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన క్రీడాకారులు.. ఆయా విభాగాలకు సంబంధించిన అంశాల్లో పోటీ పడుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. స్థానిక నిర్వాహకులు, గిరిజన గురుకులం సిబ్బంది ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, స్థానిక ఫిజికల్ డైరెక్టర్స్ బృందం క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కంగ్టి ప్రిన్సిపల్ శ్రీనివాస రావు, ఐబటి రాజేంద్రనగర్ ప్రిన్సిపల్ సురేందర్, హయత్ నగర్ ప్రిన్సిపల్ యాదగిరి, స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్, రీజినల్ కోఆర్డినేటర్ పిఎస్ కళ్యాణి, జిన్నారం గిరిజన గురుకులం ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో బతుకమ్మ సంబురాలు







నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ రజిత ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఉదయం నుంచే పూలను సేకరించి రంగురంగుల బతుకమ్మలను తయారుచేసి ఆనందోత్సాహాల మధ్య పండుగను జరిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రజిత మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశం, అధ్యాపకులు విట్టల్, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, సుజాత, అనిత, శశికళ, మల్లేశం, నాగరాజు, బాలరాజు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరిపారు. కళాశాల స్త్రీ సాధికారికత సంఘ సమన్వయకర్త సావిద్య ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. విద్యార్థినులు నూతన వస్త్రాలు ధరించి పూలతో కన్నుల విందుగా అమర్చిన బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తాడేపల్లి పతంజలి అధ్యాపక సిబ్బంది ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలోనూ బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సదాశివపేట పట్టణ ప్రథమ పౌరురాలు పిల్లోడి జయమ్మ ముఖ్యఅతిథిగా హాజరై.. గౌరమ్మ పూజ చేసి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ ప్రత్యేకత గురించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలి పటేల్ ప్రభు, మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ఉద్రుతలూగించి తెలంగాణ సాధనకు ఈ బతుకమ్మ పండుగ ఎంతో ఉపయోగపడిందన్నారు. తదనంతరం అందంగా బతుకమ్మలను అలంకరించుకొచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి వర్షిత, ద్వితీయ బహుమతి బలరాం ప్రణీత, బలరాం స్వాతి, తృతీయ బహుమతి దీక్షిత గౌడ్, మౌనిక దక్కించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయ ఎరాలు అరవింద శ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ



నవతెలంగాణ-హత్నూర

ఆడపిల్ల పుడితే ఊరంతా సంబురాలు నిర్వహించుకోవాలని చందాపూర్ సర్పంచ్ సుజాత కృష్ణ అన్నారు. గ్రామంలోని ముగ్గురు ఆడపిల్ల తల్లులకు గ్రామ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కొత్త బట్టలు పెట్టి ఘనంగా సన్మానించారు. ప్రతీ ఆడపిల్లకు సుకన్య యోజన చేయించారు. ఆడపిల్ల పుడితే ఇంటికి మహాలక్ష్మి వచ్చినట్టు అని సర్పంచ్ అన్నారు. పురుషులతో సమానంగా ఆడపిల్లలను పెంచడమే కాకుండా ఉన్నత విద్యను చదివించి ఉద్యోగులలో స్థిరపడే విధంగా ప్రతీ తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సంఘం లీడర్స్ ఇందిరా, వీవోఏ సక్కుబాయి,గ్రామ మహిళా సంఘాల సభ్యులుపాల్గొన్నారు.

అన్ని నియోజకవరాల్లో వైయస్సార్‌టీపీ పోటీకి సిద్ధం

- వైయస్సార్ టీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు టి. నరేష్.



నవతెలంగాణ-టేక్మాల్

అందోల్ గడ్డపై వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాను ఎగురావేయడం ఖాయమని వైయస్సార్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు టి. నరేష్ ధీమా వ్యక్తం చేశారు. టేక్మాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరేష్ మాట్లాడుతూ దిగవంత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైయస్సార్ టీపీ అధినేత్రి వైయస్ షర్మిల ఏర్పాటు చేసిన పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా 119 స్థానాల్లో పోటీకి సిద్ధం కావాలని కోరారు. అదేవిధంగా నరేష్ మాట్లాడుతూ వైయస్సార్ ప్రవేశ పెట్టిన పథకాలను మళ్ళీ తీసుకొని రావాలంటే వైయస్సార్ టీపీ అధికారంలోకి రావాలని అందుకు ప్రజలంతా వైయస్సార్ తెలంగాణ పార్టీని అందరించాలని నరేష్ కోరారు అదేవిధంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ మేనిఫెస్టో త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. అదేవిధంగా గత పాలకులు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని సవాల్ విసిరారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా తెలంగాణలో రాజన్న రాజ్యం రావాలని అందుకు ప్రజలు వైయస్సార్‌టీపీని ప్రతి ఒక్కరు అందరించాలని ఆయన కోరారు

పువ్వులను పూజించే గొప్ప పండగ బతుకమ్మ

- అడపడుచుల ఔన్నత్యాన్ని చాటి చెప్పే పండుగ
- మంత్రి హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ ఆడపడుచులకు మంత్రి హరీశ్ రావు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులపాటు నిర్వహించుకునే పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజుల పాటు తిరొక్క రంగులతో అడపడుచులు నిర్వహించుకునే పండుగ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను 9 రోజుల పాటు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలందరు సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తు, దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు.

ఎంఎల్‌హెచ్‌పిలు ఎక్కడ

- వైద్యం కోసం ఎదురుచూస్తున్న
- ప్రభుత్వ వైద్యం పల్లెలకు అందని ద్రాక్షేనా?



నవతెలంగాణ-టేక్మాల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పల్లె ప్రజలకు వైద్యాన్ని అందించి ఆరోగ్య పల్లెలుగా తీర్చిదిద్దడం కోసం హెల్త్ వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేశారు. తాజాగా టేక్మాల్ మండలంలో 8 హెల్త్ వెల్నెస్ సెంటర్లను మంజూరి చేస్తూ పాల్వంచ, ధనురా, ఏలకుర్తి, సూరంపల్లి, తంపులూరు, బోడుమెట్పల్లి, వేల్పుగొండ, గ్రామాలలో గ్రామాలలో సుమారు ఐదువేల జనాభాకు ఒక్కరు ఎంఎల్‌హెచ్‌పిని సుమారు రూ.40 వేల వేతనం ఇచ్చి నియమించారు. వీరి ఆధీనంలో ఇద్దరు పనిచేయాల్సి ఉంటుంది. సాధారణ జబ్బులతోపాటు దీర్ఘకాలిక జబ్బులు బీపీ షుగర్ దగ్గు జలుబు వాటితో పాటు మహిళలకు ప్రతి బుధవారం, సోమవారం, శుక్రవారం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. వీరితోపాటు చిన్న పిల్లలు, బాలింతలకు కూడా పరీక్షలు చేయాల్సి ఉంటుంది. రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు నిర్వహిస్తే పల్లె ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే పరిస్థితి ఉండదు. మారుమూల ప్రాంతాలు పల్లె ప్రజలకు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఎంఎల్‌హెచ్‌పిలు లేకపోవడంతో పల్లెల్లో ఉండే ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోకి వచ్చి వైద్య సేవలు వినియోగించుకుంటున్నారు. వీరిని పర్యవేక్షించాల్సిన అధికారులు సక్రమంగా పర్యవేక్షించకపోవడంతోనే వెళ్లి సెంటర్లు తెచ్చుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెల్‌నెస్ సెంటర్లు తెరుచుకునే విధంగా చర్యలు చేపట్టాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.

తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా

- మైనంపల్లి రోహిత్ విజయానికి కృషి చేస్తా
- త్వరలో కాంగ్రెస్‌లో చేరిక
- ఎండి షాహిద్ పాషా



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు అధ్యక్షులు ఎండి షాహిద్ పాషా ప్రకటించారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు విజయం కోసం కృషి చేస్తానన్నారు. తాను 1985 నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీల రాజకీయాల్లో ఉండి రామతీర్థం ఉప సర్పంచ్‌గా, సర్పంచ్‌గా, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా, టీడీపీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నో పదవులను నిర్వహించినట్లు తెలిపారు. 2009లో మెదక్ ఎమ్మెల్యేగా మైనంపల్లి హనుమంతరావు ఉన్న సమయంలో ఆయన అనుబంధం, ఆప్యాయత, ప్రేమానురాగాలు, స్వచ్ఛంద సేవ తదితర సేవా కార్యక్రమాలను మరువలేనన్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కుమారుడు రోహిత్ రావుకు మెదక్ కాంగ్రెస్ టికెట్ ఇవ్వడం సంతోషమన్నారు. హనుమంతరావుపై ఉన్న అనుబంధంతోనే ఆయన కుమారుడు రోహిత్ రావ్ విజయానికి కృషి చేస్తానని, త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు షాహిద్ పాషా తెలిపారు. షాహిద్ పాషా వెంట కురుమ కుమార్, నల్లోల్ల సత్తయ్య తదితరులు ఉన్నారు.

కోలపల్లి చెక్ పోస్ట్‌ను పరిశీలించిన ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

161వ జాతీయ రహదారిపై పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్‌ను శుక్రవారం మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లకూడదన్నారు. డబ్బులు తీసుకు వెళ్లేవారు సరైన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే లైవ్ లోకేషన్ ద్వారా మాత్రమే ఫోటోలు వీడియోలు వాట్సాప్ మెసేజ్‌లు పంపించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ జార్జ్ ఎస్ఐ బాలరాజు, రాజయ్య, రేగోడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వీహెచ్‌పీ, భజరంగ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర



నవతెలంగాణ-వెల్దుర్తి

విశ్వహిందూ పరిషత్, భజరంగ్ ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర శుక్రవారం మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా నిర్వహించనున్నామని మండల అధ్యక్షుడు గజం చంద్రకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొట్టి మల్లేశం విశ్వహిందూ పరిషత్ విభాగ్ సంఘటన మంత్రి మాట్లాడుతూ 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ గ్రామ కమిటీలను పెంచాలని యువకులను అధిక సంఖ్యలో ధర్మం పట్ల నిష్ఠ గల వ్యక్తులను తయారు చేయాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్తు పూజ సాధుసంతుల మార్గదర్శ మండల కార్యక్రమాల యోజన నిర్వహిస్తుందని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ చేపట్టేటువంటి అనేక ఉద్యమాలను విజయవంతం చేయడంలో హిందూ యువత పాత్ర ప్రముఖంగా ఉండాలని యువతకు హిందూ సాంస్కృతి సంప్రదాయ పట్ల తెలియజేస్తూ వ్యసనముక్తభారత్ లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా కార్యదర్శి ప్రభాకర్, ట్రైలర్ పోచయ్య, కోదండ శేఖర్ గౌడ్, కిచిగారి శ్రీనివాస్, కృష్ణంగారి నవీన్, అంగడిపేట మహేందర్ గౌడ్, కర్రె గణేష్, ఏదుల రమేష్, వర్షపల్లి రమేష్, పర్సపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి రమేష్, హనుమాద్రి శ్రీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరణ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో భూసార పరీక్ష కోసం శుక్రవారం కౌడిపల్లి మండల పరిధిలోని డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు రైతుల నుంచి మట్టి నమూనా సేకరణ చేపట్టారు. భూసార పరీక్షలు చేయడం వల్ల కలిగె ప్రయోజనాలను, అదేవిధంగా రైతులు పొలంలో ఎరువులు పురుగుల మందులు పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల విద్యార్థులు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద చింతకుంట గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ కడారి నాగరాజు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంఘం రైతులకు టమాట పంటపై అవగాహన



నవతెలంగాణ-చేగుంట: గుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ హైటెక్ సీడ్ కంపెనీ సాయంతో శుక్రవారం ఇబ్రహీంపూర్ గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘం రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించి టమాట పంటలో వచ్చే తెగుళ్ల వంటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సెహగల్ ఫౌండేషన్ సంస్థ ఇచ్చిన టమాటా విత్తనాల కంట్రోల్ ప్లాట్, డెమో పాట్‌లో గమనించిన తేడాలను, పంటలో చేపట్టిన సస్యరక్షణ చర్యల గురించి మహిళ రైతు సంఘం వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు , సెహగల్ ఫౌండేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్, అఖిల్, పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలి

- ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-టేక్మాల్

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన దృష్ట్యా వచ్చిపోయే వాహనాలను పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సూచించారు. శుక్రవారం బోడుమెట్పల్లిలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులు సక్రమంగా లేవని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాహనాల్లో దురుసుగా వెళ్లే వారిపై కఠినంగా ఉండాలని అధిక స్పీడు నియంత్రించాలని, అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని పకడ్బందీగా చేపట్టాలని, సరియైన ఆధారాలు లేని వాహనాలను సీజ్ చేయాలని సూచించారు. చట్టానికి అందరూ సమానులేనని ఎవరిని వదలకూడదన్నారు. సంగీత కార్యక్రమాలు చేపట్టే ప్రాంతాలపై ప్రత్యేకంగా నిఘా పెంచుతున్నామని, జిల్లా సరిహద్దుల్లో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అల్లాదుర్గం సీఐ జార్జ్, టేక్మాల్ ఎస్సై రమేష్ చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

ఖాన్ తలాబ్‌లో వేలాదిగా చనిపోతున్న చేపలు





నవతెలంగాణ-నార్సింగి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పథకాలలో మిషన్ కాకతీయ ఒకటి. దాని అంతర్గతంగా చెరువులను బాగు చేయించి, చెరువు కట్టల నిర్మాణం జరిపి, చెరువులలో ప్రభుత్వం తరపున చేప పిల్లను వదిలి మత్స్య సంపద పెంచి, తద్వారా మత్స్య సంపదపై ఆధార పడిన వారికి ఆర్థిక లాభం చేకూర్చడం. ఇంత మంచి లక్ష్యంతో నడుస్తున్న పథకం కొన్ని చోట్ల నిర్వీర్యం అవుతుంది. నార్సింగి మండల కేంద్రంలోని ఖాన్ తాలాబ్ (కాముని చెరువు)లో గత 3 రోజులుగా చేపలు వేలాదిగా చనిపోతున్నా పట్టించుకునే వారే లేరని స్థానికులు వాపోతున్నారు. చెరువు పరిసర ప్రాంతంలో చేపల మృతితో దుర్గంధం రావడంతో చెరువు కట్టపై నుంచి శంకాపూర్ వెళ్ళే వారికి ఇబ్బందికరంగా మారింది. సంభందిత అధికారులు చేపల మృతికి కారణం తెలుసుకుని మత్స్య సంపద వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం

- నలుగురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

గ్యాస్ సిలిండర్ పెద్ద శబ్దంతో పేలడం వలన ఇల్లు ధ్వంసమైన సంఘటన మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితులు అదే గ్రామానికి చెందిన వడ్ల వీరమన 75 ఏండ్లు వయసుగల వృద్దురాలు ఇంట్లో వంట గ్యాస్ అయిపోవడంతో ఇంటి పక్కనే గల కుంట్ల పండరి సహాయంతో వెల్దుర్తి లో ఉన్న ఇండియన్ గ్యాస్ గోదాం నుండి తెప్పించుకోవడం జరిగిందన్నారు. అప్పుడే తెచ్చిన సిలిండర్ పై వంట కార్యక్రమం చేసే ప్రయత్నంలో గ్యాస్ వెలిగించుండగా ఒక్కసారిగా గ్యాస్ లీకేజీ అకస్మాత్తుగా మంటలు వ్యాపించి బారి శబ్దంతో సిలిండర్ పేలడం వీరమని తీవ్ర గాయాల పాలయింది. ఇల్లు కూడా ధ్వంసం అయిందన్నారు. పక్కనే ఉన్న కుంట్ల పండరి మంగలి శ్యామల మంగలి వరలక్ష్మి ఇంటి శిధిలాలు మీద పడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని హుటాహుటిన తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు. వెల్దుర్తి ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

విద్యార్థుల అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదం

- గిరిజన గురుకుల సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి నవీన్ నికోలస్



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థుల అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో దోహద పడతాయని. గిరిజన గురుకుల సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి నవీన్ నికాలోస్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల మైదానంలో ఏడవ జోనల్ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, అదిలాబాద్ ఆర్సి రీజియన్ గిరిజన గురుకుల సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి నవీన్ నికాలస్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చానాయక్, ఆర్సీ సంపత్ కుమార్ ఇన్చార్జి ప్రిన్సిపల్ కళ్యాణి వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ప్రధానచార్యులుతోపాటు సుమారు 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ మాట్లాడుతూ నర్సాపూర్‌లో ఈ జోనల్ స్థాయి క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యుత్‌తో పాటు క్రీడలు కూడా ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. ఈ మేరకు విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గేమ్ సైన్స్ స్పోర్ట్స్ ఇన్చార్జి పిడి సుజాత, వైస్ ప్రిన్సిపాల్ చార్లెస్, సీనియర్ లెక్చరర్ సిహెచ్ వెంకటయ్య, కే సుధీర్, శ్రీనివాస్, గురుకుల పాఠశాల కళాశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌పై పోటీకి సై అంటున్న ' ఈటెల'

- ఇంకా ఖరారు కానీ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు







నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ నుంచి మూడోసారి పోటీ చేస్తుండడంతో ఆయన పై తాను పోటీ చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రకటించుకున్నారు. పార్టీ అధిష్టానం ఇంకా అధికారికంగా అభ్యర్థులను ప్రకటించలేకపోయింది. ఈటెల రాజేందర్ మాత్రం హుజురాబాద్‌తోపాటు గజ్వేల్‌లో సీఎం మీద పోటీ చేస్తానని సవాలు చేశారు. పార్టీ అధిష్టానాన్ని ఒప్పించి మెప్పించి గజ్వేల్ బరిలో దిగుతానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీపడుతుండగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేరుతోపాటు జస్వంత్ రెడ్డి, బండారు శ్రీకాంత్ రావు పేర్లను పిసిసి ఏఐసీసీ పంపినట్లు విశ్వసనీయ సమాచారం. గజ్వేల్ ప్రాంతంలో మాత్రం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి టికెట్ దక్కుతుందని ఆయన వర్గీయులు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే ప్రచారంలో నర్సారెడ్డి వర్గం దిగిందని చెప్పాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తుండడంతో కీలక నియోజకవర్గంగా గజ్వేల్ మారింది. ఏ స్థాయి నాయకుడైన ఉంటే గట్టి పోటీ ఇస్తారని గజ్వేల్ ప్రాంతంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరుగా చర్చ జరుగుతుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గజ్వేల్‌లో బలమైన అభ్యర్థులను రంగంలో దించినాటటమి చవిచూశారు. ఇప్పుడు మూడవసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రతిపక్షాలు బలమైన అభ్యర్థులను దించాలని అన్వేషిస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి బాస్ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండుసార్లు విజయం సాధించి తెలంగాణ రాష్ట్ర సాధకుడే గజ్వేల్ పాలకుడిగా మారి, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. 2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సంవత్సరంలోనే జరిగే సాధారణ శాసనసభ ఎన్నికలకు మరోసారి గజ్వేల్ నుంచే పోటీ చేస్తున్నానని తొలి జాబితాలోనే తన పేరును ప్రకటించుకున్నారు. బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పోటీ చేస్తానని ప్రకటిస్తున్నా బీజేపీ పాలసీ ప్రకారం ఒక్క నాయకుడికి రెండు టికెట్లు ఇచ్చేందుకు అంగీకారం లేదు. అయితే పార్టీ అధిష్టానం ఈటలకు సిగ్నల్ ఇస్తే గజ్వేల్‌లో రసవత్తరంగా పోటీ ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. గజ్వేల్ ప్రాంతంలో రాజకీయంగా వ్యాపారంగా ఈటలకు పరిచయాలు ఉన్నాయని చెప్పాలి. మరో విషయం ఏమిటంటే బీసీ ఓట్లను చీల్చే అవకాశం ఉంటుంది. నిజాంబాద్ జిల్లా కామారెడ్డి అసెంబ్లీ స్థానంలో కూడా పోటీ చేస్తున్నప్పటికీ తన స్థానం ఎప్పుడూ గజ్వేల్ అని కరాకండిగా చెప్పారు. 1983 నుంచి 2004 వరకు కేసీఆర్ సిద్దిపేట అసెంబ్లీ నుంచి పోటీ చేశారు. 1985 తెలుగుదేశం పార్టీ నుండి 2004 వరకు సిద్దిపేట అసెంబ్లీ స్థానంలో వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు.. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో సెంటిమెంటు అసెంబ్లీ స్థానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచే పోటీ చేయాలని గజ్వేల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు ముఖ్యమంత్రికి సెంటిమెంటుగా వివరించడంతో గజ్వేల్ బరిలో తొలిసారిగా 2014 అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. 2018 ఎన్నికల్లో కూడా రెండోసారి గజ్వేల్ పరిధిలోని ఉండి విజయం సాధించారు. ముచ్చటగా మూడోసారి రంగంలో దిగిన ఆయన సత్తా చాటాలని చూస్తున్నారు. గజ్వేల్ అసెంబ్లీ పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. సిద్దిపేటలో ఆరుసార్లు, గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి రెండుసార్లు, రెండుసార్లు పార్లమెంట్ కు పోటీ చేసి గెలుపొందారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఒక్కసారి మినహా ఆయనకు ఓటమి లేదు. కేసీఆర్‌ను ఢీకొట్టేందుకు కాంగ్రెస్, బీజేపీ నుంచి అభ్యర్థులు ఎవరనేది ఇంకా తర్జనభర్జన పడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి

కాంగ్రెస్ పార్టీని గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తూముకుంట నర్సారెడ్డి, ఆయన కూతురు అంక్షారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జస్వంత్ రెడ్డి, బండారు శ్రీకాంత్ రావు, బీజేపీ నుంచి నల్లమల్ల శ్రీనివాస్, నంద గౌడ్, రాంప్రసాద్ రావు తదితరులు టికెట్ ఆశిస్తున్నారు. ఇతర పార్టీల అభ్యర్థుల ఊసే లేదు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-జోగిపేట

బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి ఆందోల్ మండల పరిధిలోని డాకూర్ గ్రామ సమీపంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన శంకరయ్య (40) తన ఇంటి నుంచి వ్యవసాయ పొలానికి వెళుతున్న క్రమంలో హైవే రోడ్డు దాటుతుండగా అటువైపుగా వస్తున్న బైకు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే విషయం తెలుసుకున్న ఎస్సై 2 మొగులయ్య తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని 108 వాహనంలో జోగుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు దక్కుతున్నట్లు వారు తెలిపారు.

రూ.1.17 లక్షల నగదు సీజ్



నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని అయినా పూర్ గ్రామ శివారులో శనివారం సాయత్రం పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా మర్కుక్ మండలంలోని చేబర్తి గ్రామానికి చంద్రశేఖర్ కారులో తీసుకెళున్న రూ 1లక్ష 17 వేల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. సిద్దిపేటలో వాహన ఫైనాన్స్ చెల్లించడానికి నగదును తీసుకువెళ్తున్నానని వాహన దారుడు పోలీసులకు చెప్పినట్లు సమాచారం

మహిళా సంఘం రైతులకు టమాట పంటపై అవగాహన



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో సెహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ హైటెక్ సీడ్ కంపెనీ సాయంతో శుక్రవారం ఇబ్రహీంపూర్ గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘం రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించి టమాట పంట లో వచ్చే తెగుళ్ల వంటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సెహగల్ ఫౌండేషన్ సంస్థ ఇచ్చిన టమాటా విత్తనాల కంట్రోల్ ప్లాట్, డెమో ప్లాట్ లో గమనించిన తేడాలను, పంటలో చేపట్టిన సస్యరక్షణ చర్యల గురించి మహిళ రైతు సంఘం వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు , సెహగల్ ఫౌండేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

దేవక్కపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పంజాల అజయ్ కుమార్ నియామకమయ్యారు. శుక్రవారం రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి మండల నాయకులతో కలిసి అజయ్ కుమార్‌కు నియామకపత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,గూడెల్లి శ్రీకాంత్, మంకాల ప్రవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ సందర్భంగా వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేస్తున్నారు. డబ్బు, మద్యం తరలింపుపై నిఘా పెంచారు. అనుమానం ఉన్న వాహనాలను ఆపి పరిశీలిస్తున్నారు. మొండిచింత వద్ద గజ్వేల్ రామాయంపేట రహదారిపై ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. పోలీసులు ఈ క్రమంలో అటుగా వెళ్తున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎస్సై చైతన్య కుమార్ రెడ్డితో పాటు దౌల్తాబాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిన్నబోయిని మాదరి (80) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలధ్యక్షులు మ్యాకల కనకయ్యలు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు పాములపర్తి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్ , నాయకులు చెక్కల నర్సింలు, నీల రాజు నారని భుమయ్య, చెక్కలి రాములు, బోయిని మల్లేశం, మేకల శ్రీనివాస్, బోయిని లక్ష్మణ్, ఆంజనేయులు, తదితరులున్నారు

ఉపసర్పంచ్‌ను పరామర్శించిన డిబిఎఫ్ నేత శంకర్



నవతెలంగాణ-దౌల్తాబాద్: మండల పరిధిలోని సూరంపల్లి గ్రామ ఉపసర్పంచ్ బోల్లం స్వామి తండ్రి కిష్టయ్య మరణించిన విషయం తెలుసుకొన్న డిబిఎఫ్ జాతీయకార్యదర్శి పెద్దలింగన్న, శంకర్ శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వారి వెంట నాయకులు డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, రాజేష్ తదతరులు పాల్గొన్నారు.

అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గజ్వేల్ లో శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి కిషన్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపు 400 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ఆకలిగా ఉన్న వారికి అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమవాస్య ముందు రోజులు పితృపక్షం రోజుల్లో అన్నదానం నిర్వహిస్తే పూర్వీకుల ఆత్మ శాంతిస్తుందని పురాణాలు చెబుతున్నాయని దివంగత అత్తెల్లి శంకరయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు అత్తెల్లి కిషన్, శ్రీనివాస్ అన్నదానం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్,సిద్ధి బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య, కొమరవెల్లి శంకరయ్య, అయిత సత్యనారాయణ, తోట బిక్షపతి, శివకుమార్, జూలూరి నర్సింలు, జూలకంటి ప్రభాకర్, దోమకొండ సురేందర్, సతీష్, కల్లూరి సత్యనారాయణ, సిద్దేశ్వర్, కైలాస ప్రశాంత్, గందే సంతోష్, పాల్గొన్నారు.

కూట్లో రాయి తీయనోడు.. ఏట్లో రాయి తీస్తాడా..?

- ప్రభాకర్ రెడ్డిదే దుబ్బాక



నవతెలంగాణ-దుబ్బాక: మూడేళ్లలో రూపాయి తేనోడు అభివృద్ధి చేస్తానంటూ ప్రచారానికి బయలుదేరారని, కూట్లో రాయి తీయనోడు... ఏట్లో రాయి తీస్తాడా...? అంటూ ఎమ్మెల్యే రఘునందన్ రావుపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగెం ప్రభాకర్ ముదిరాజ్ మండిపడ్డారు. గెలిచి మూడేళ్లవుతున్నా నియోజకవర్గ అభివృద్ధికి నిధుల్ని తేవడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యాడన్నారు. శుక్రవారం దుబ్బాక లో ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ నిధులతోనే దుబ్బాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దుబ్బాక ఉపఎన్నికల్లో కేంద్ర నిధుల్ని తెచ్చి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రఘునందన్ రావు అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. మెదక్ ఎంపీ, బిఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపుతో అభివృద్ధిలో దుబ్బాక మలుపు తిరుగుతుందన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని దుబ్బాక ప్రజలు సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో ఎగిరేది ముమ్మాటికి గులాబీ జెండాయేనన్నారు. బీజేపీ, కాంగ్రెస్ లను దుబ్బాక ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.

నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కేవలం ప్రచారమే

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజక వర్గంలో మంత్రి హరీష్ రావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకుంటున్నారే తప్ప నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమీ లేదని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేవలం కాంట్రాక్టర్ లకు లబ్ధి పొందే పనులను చేపిస్తూ , కోట్ల రూపాయలను దండుకుంటున్నారని మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలో ప్రధాన రోడ్లు మరమ్మతులు చేయడం, జిల్లాకేంద్రం కాబట్టి కొన్ని కార్యాలయాల నిర్మాణాలు చేస్తున్నారు తప్ప పల్లెల్లో అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీసం మహేందర్, జయంత్, కనకయ్య, పర్శరాంలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభకు బీసీలు తరలిరావాలి

- బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం కన్వీనర్ రవీందర్ గౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఈనెల 15న హైదరాబాదులోని కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో ఈ నెల 15న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టే రాష్ట్ర మహాసభలకు బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన అన్ని వర్గాలు పెద్ద ఎత్తున తరలి రావాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. బీసీలకు రాష్ట్రంలో దేశంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖలు, మహిళా బిల్లులో ఓబీసీలకు అవకాశం ఇంకా అనేక విషయాలను వివరిస్తారని పేర్కొన్నారు. బీసీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.

ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు అధిక లాభాలు



నవతెలంగాణ-వర్గల్

రైతులు వ్యవసాయ సాగులో పంటల మార్పిడి జరిపి ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తేనే అధిక లాభాలు ఉన్నాయని రాష్ట్ర ఆయిల్ ఫామ్ డియం శంకర్ అన్నారు. శనివారం మండలంలోని హకీంపేట గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పైసాగు రైతులకు ఎకరాకు 57 మొక్కల చొప్పున 90 శాతం సబ్సిడీని అందిస్తుందన్నారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చు నిమిత్తం ఎకరానికి రూ.4200 ప్రతి సంవత్సరానికి ఇస్తుందని,అలాగే డ్రిప్ ఇరిగేషన్ రాయితీపైన అందుబాటులో ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో రైతులు అంతర్గత పంటలను వేసుకొని రెట్టింపు ఆదాయం పొందవచ్చని సూచించారు. పంట సాగు చేసిన ప్రతి రైతుతో ఎంఓయు చేయించుకొని పంట దిగుబడిని దళారులు లేకుండా నేరుగా రైతుల ద్వారానే తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అనిల్, మండల వ్యవసాయ అధికారిణి శేషశయన, ఏఇఓలు ధర్మేందర్, భారతి, సంతోష్, సునీత, స్వర్ణ, ఇంచార్జ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో



నవతెలంగాణ-గజ్వేల్

అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు టీజేఎస్ జిల్లా కన్వీనర్ నిరుడి స్వామి తెలిపారు. టీఎస్పీఎస్సీ నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు భారీగా నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శనివారం గజ్వేల్ - హైదరాబాద్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి పలువురి చేరిక



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ నుంచి బీజేపిలోకి పలువురు చేరారు. దౌల్తాబాద్ మండలం కోనాపూర్ గ్రామ సర్పంచ్ పంచ స్వామి, వార్డు మెంబర్లు భవాని, రాజమణి, బాలస్వామి, మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు పిట్ల రవి, బోయిని యాదగిరిలతో పాటు సుమారు 40 మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. అనంతరం చిట్టాపూర్ ఎంపీటీసీ సభ్యుడు కనకయ్య తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు ఎంపీటీసీ కనకయ్య కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీజేపీ అక్బర్‌పేట-భూంపల్లి మండలాధ్యక్షుడు అరిగె కృష్ణను, వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ ప్రమాదంలో గాయపడ్డ బొప్పాపూర్ గ్రామానికి చెందిన కోనాపురం రాములు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

త్రో బాల్ పోటీలకు బాల బాలికల ఎంపికలు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్‌జీఎఫ్ అండర్ 19 ఉమ్మడి మెదక్ జిల్లా త్రో బాల్ బాల బాలికల ఎంపికలు శుక్రవారం సిద్దిపేట జిల్లాలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి నాగేందర్ సిద్దిపేట జిల్లా ఎస్‌జిఎఫ్ అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట్ స్వామి, ఉప్పలయ్య, కనకయ్య, ఫిజికల్ డైరెక్టర్స్ గుండి ప్రవీణ్, వెంకటేష్, దేవరాజు, ఆంజనేయులు, డాక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 19 పోటీలలో పాల్గొంటారు.

జేఎల్ఎంకు ఆత్మీయ వీడ్కోలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామంలో విధు లు నిర్వర్తించి బదిలీపై వేళ్తున్న జేఎల్ఎం శరీఫ్ ను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ సీత లక్ష్మి అధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఇన్నాళ్లు గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలందించినందుకు శరీఫ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నూతన జేఎల్ఎంగా విధులు చేపట్టిన మేడిపల్లి నరేశ్ ను శాలువ కప్పి సాదరంగా ఆహ్వానించారు. వార్డ్ సభ్యులు సంతోష్, సాయి, ప్రసాద్, పీఏసీఎస్ డైరెక్టర్ సీత భూమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగదేవపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-జగదేవపూర్

సేవాసంగం ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం కేంద్రంలో గల గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారంనాడు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఎచ్ఐవి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాసంగం ప్రాజెక్ట్ మేనేజర్ జ్యోతి సిబ్బంది విజయలక్ష్మి, పూర్ణిమ, నవనీత, ప్రమీల, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్‌కు పలువురి రాజీనామా



నవతెలంగాణ-దుబ్బాక

గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న తమను గుర్తించడం లేదని లచ్చపేట యూత్ కాంగ్రెస్ నాయకులు పడాల వినయ్ కుమార్, శ్రవణ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండానే లచ్చపేటలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ తమను అవమానిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో మీడియాతో వారు మాట్లాడారు. కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్న తమను గుర్తించకపోవడం బాధాకరమన్నారు. శ్రీనివాస్ రెడ్డి ఒంటెద్దు పోకడలతో తాము మనస్థాపం చెందామన్నారు.అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యచరణ త్వరలోనే వెల్లడిస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు సోహెల్, అఫ్సర్ ఉన్నారు.

ఎన్నికల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ-గజ్వేల్

శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గానికి సంభందించి గజ్వేల్ ఐఓసి కార్యాలయంలో ఏ బ్లాక్ నందు ఎన్నికల ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఐఓసి కార్యాలయంలో అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూంలో గట్టి బందోబస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కిటికీలను పూర్తిగా ఇటుకలతో ముసివేయాలన్నారు. స్ట్రాంగ్ ముందు చుట్టూ సీసీ కెమెరాలు మార్చాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ పక్కనే విద్యుత్ మాపక గది ఉన్నందున ఫైరింగ్ సంబంధించి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించడానికి ఫైర్ వాహనాన్ని అందుబాటులో డిస్ట్రిబ్యూషన్ అయ్యేంతవరకు 24/7 ఉంచాలని జిల్లా అసిస్టెంట్ ఫైరింగ్ ఆఫీసర్ సురేష్‌ను ఆదేశించారు. తపాలా కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గం నూతన ఓటర్లకు సంబంధించి ఓటర్ ఐడి కార్డులు వచ్చాయా అని తపాలా కార్యాలయ సిబ్బందిని అడిగారు. కార్డులు వచ్చిన వెంటనే గ్రామాల్లోకి వివిధ శాఖలకు డిస్ట్రిబ్యూషన్ చేసి పంపిణీ చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి గదిని స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ సిబ్బంది 24/7 డ్యూటీ చేసేందుకు అందజేయాలని ఆర్ అండ్ బి డి కి తెలిపారు. అలాగే ఎలక్షన్ మెటీరియల్ రూమ్, ఈవీఎం కమిషన్ హాల్, ఈఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్ లో అకౌంటింగ్ టీం, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, వీడియో వ్యూవింగ్ టీం సెల్‌లను పరిశీలించారు. ప్రతి సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేయబడిన పోలింగ్ స్టేషను పరిశీలించారు. ప్రహరీ గోడ లేనందున చుట్టూ బారికేడింగ్ పెట్టాలన్నారు. పోలింగ్ బూత్‌ల వారిగా నంబర్లు వేసి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట గజ్వేల్ ఆర్డీవో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బన్సీలాల్, ఏసిపి రమేష్, తహసీల్దార్ బాలరాజు తదితరులు ఉన్నారు

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉండటం గజ్వేల్ ప్రజల అదృష్టం

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

ఊరూర అభివృద్ధి ఇంటింటా సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం దిలాల్పూర్ గ్రామంలో శుక్రవారం గజ్వేల్ రూరల్ మండల భూత్ స్థాయి సమావేశాన్ని బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండే మధు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించడం ఇక్కడి ప్రజల అదృష్టం అన్నారు సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి హరీష్ రావు ఆదేశానుసారం బీఆర్ఎస్ మండల భూత్ కమిటీల విస్తృత సమావేశాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో వివిధ వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వారి ముఖాల్లో సంతోషం నింపుతూ వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్న నాయకులు కేసీఆర్ అని అన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ ప్రాంత ఎమ్మెల్యేగా ఉండి రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా సేవలు అందిస్తున్న సీఎం కేసీఆర్‌ని ముచ్చటగా మూడోసారి ఇక్కడ నుండి ఎమ్మెల్యేగా అత్యదిక ఓట్ల మెజార్టీ ఇచ్చి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చూద్దాం అని అన్నారు. గజ్వేల్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఒక మోడల్ బస్టాండ్ , రింగు రోడ్డు , గజ్వేల్‌కు రైలు, ఎరువుల కొరత లేకుండా ఇక్కడ నుండి రెక్ పాయింట్ , మినీ ఆఫీసుల సముదాయం, విశాలమైన రోడ్ల నిర్మాణం, అన్ని క్లస్టర్ గ్రామాల్లో రైతు వేదికలు, నూతన గ్రామ పంచాయతీలు, సీసీ డ్రెన్స్ నిర్మాణాలు, మినీ పంక్షన్ హాళ్లు, ఇలా చెప్పుకుంటు పోతే మన గజ్వేల్ ప్రాంతానికి ఇవన్నీ చేశారు. ఎమ్మెల్యేగా ఉండటము వల్లే సాధ్యం అయిందన్నారు. ఈ ప్రాంత ప్రజలుగా మనం గర్వించదగ్గ విషయం అన్నారు. భారీ మెజార్టీతో గెలిపించుకుందామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లేశం, ఆత్మకమిటి చైర్మన్ కృష్ణా రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ వెంకట్ గౌడ్, రైతుబందు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు రవీందర్ రావు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చిన్న మల్లయ్య, రఘుపతి రెడ్డి, బొల్లారం ఎల్లయ్య, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షుడు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, తాటికొండ మధుసూదన్ రెడ్డి, గొడుగు స్వామి,ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ కమిటీల డైరెక్టర్లు, అనుబంద సంఘాల అధ్యక్షులు, నాయకులు, బూత్ కమిటీ మెంబర్లు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్



నవతెలంగాణ-కోహెడ

సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014, 2018 ఎన్నికలకు ముందు ప్రజా ఆశీర్వాద సభ హుస్నాబాద్‌లోనె నిర్వహించారని అలాగే రేపు హుస్నాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. హుస్నాబాద్ డివిజన్‌గా ఏర్పాటు కావడంతో పాటు, ఏసీపీ భవనం, సమీకృత కార్యాలయాలు, గిరిజనులకు 3 కోట్లతో సంక్షేమ భవనం లాంటి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గతంలో 1.5 టీఎంసీలు ఉన్న శనిగరం ప్రాజెక్ట్‌ను పునరుద్ధరణ చేసి ఈ ప్రాంత రైతాంగానికి మేలు చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ, మండల కన్వీనర్ తడకల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, తిప్పారపు శ్రీకాంత్, మధుసూదన్‌రావు, పొన్నాల లక్ష్మయ్య, కర్ర రవి, కొయ్యడ పర్శరాములు, సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, సతీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, మార్కెట్ డైరెక్టర్‌లు మెతుకు లింగారెడ్డి, అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు వట్టిపల్లి రవీందర్‌రెడ్డి, పోలవేని కుమారస్వామి, గణేష్‌రెడ్డి, తిరుపతి, బండ వెంకటస్వామి, ఎంపీటీసీ కుమారస్వామి, చిట్యాల సుమన్, చిన్న ఆవుల మహేందర్, పిడిశెట్టి రాజు, అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లది మత రాజకీయాలు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దేశంలో బీజేపీ, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు మత, కుల రాజకీయాలు చేస్తున్నాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మతాన్ని పెంచి పోషిస్తూ ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం రెండు సార్లు అధికారంలోకి వచ్చినప్పటికి హుస్నాబాద్ మెట్ట ప్రాంతంలో గౌరవెల్లి, గండిపెల్లి ప్రాజెక్టులను పూర్తి చేయలేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం బీఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో పూర్తి కాలేదన్నారు. శాసన సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండమే ధ్యేయంగా పని చేయలని తెలంగాణ రాష్ట్ర ప్రజలను చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మంద పవన్, గడిపె మల్లేశ్, యెడల వనేష్, జాగీర్ సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు కొయడ సృజన్ కుమార్, అక్కన్నపెట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, మంద శ్రీనివాస్, బొజ్జపూరి రాజు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజు కుమార్, సీపీఐ మండల నాయకులు మెడవేని సారయ్య, మండల నాయకులు పుదరి రఘుపతి, ఇంద్రాల మల్లయ్య, పిట్టల ప్రసాద్, పొదిల కనకస్వామి, జంగ విజయ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో తొలిమెట్టు



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ వాకాటి కరుణ సూచన మేరకు శుక్రవారం కళాశాల ప్రాంగణంలో" పిల్లల కోసం తొలిమెట్టు" ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వి ఉమాశశి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జాతీయ సేవా విభాగం యూనిట్లు, వాలంటీర్లు ఉన్నారన్నారు. 25 లక్షల మంది ప్రైమరీ స్కూల్ విద్యార్థులు. వారిలో సూపర్ 15" అంటే ,చదువులో బాగా వెనకబడి ఉన్న విద్యార్థులను గుర్తించినట్లు ఆమె చెప్పారు. వారి అభ్యాసన నైపుణ్యంలోని లోపాలను గుర్తించి ఆ సమస్యను అధిగమించడానికిగాను కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు వారానికి ఒకరోజు ప్రాథమిక పాఠశాలకు వెళ్లి వారి విద్య నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పిల్లల కోసం సామాజిక ఉద్యమాన్ని చేపట్టనున్నారు. ఈ ఉద్యమంలో కళాశాల నుండి 200 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొననున్నారు. అంతేకాకుండా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మేరీ మాటి మేరా దేశ్ అనే కార్యక్రమం ద్వారా అమృత కలశం- మట్టి పాత్ర కార్యక్రమాన్ని కళాశాల నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి వి ఉమాశశి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీమతి బి కస్తూరిబాయ్, డాక్టర్ పి జయరాజు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జేఏసీ నాయకులకు పల్లా బహిరంగ క్షమాపణ చెప్పాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



నవతెలంగాణ-మద్దూరు

జేఏసీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పట్టభద్రుల ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మద్దూరు మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్ష కోసం నాలుగు మండలాల ప్రజలు గత ఏడు సంవత్సరాలుగా శాంతియుతంగా పోరాటాల నిర్వహిస్తుంటే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం డివిజన్‌గా ప్రకటించాల్సింది పోయి ప్రస్తుత జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి టికెట్ ప్రకటించగానే రెవెన్యూ డివిజన్ జీవో తీసుకొచ్చిన తర్వాతనే అడుగు పెడతామని చెప్పి ఎలాంటి ప్రకటన చేయకుండానే తొలిసారి చేర్యాల ప్రాంతానికి రావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆయనకు ఏ విధమైన ఉద్యమ రుచి చూపించారో గుర్తుంచుకోవాలన్నారు. చేర్యాల ప్రాంత ఆత్మగౌరవం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న జేఏసీ నాయకులను పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం చేర్యాలలో ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం రాజకీయ నిరుద్యోగులు, పని పాట లేనోళ్లు పోరాటం చేస్తుండ్రు అని సంబోధిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే పల్లా రాజేశ్వర్ రెడ్డి జేఏసీ నాయకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ సాధించేవరకు బీఆర్ఎస్ పార్టీని అడుగున వెంటాడుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, సకినాల బాల్ రాజు, తిగుల్ల కనకయ్య, పర్శరాములు, బాబు తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన ధర్మాజీపేట విద్యార్థులు



నవతెలంగాణ-దుబ్బాక

ఈనెల 18 నుండి మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ అండర్-17 (67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్) పోటీలకు దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జెడ్ పిహెచ్ఎస్ లో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీలు అక్షయ, నందిని, హర్షినిలు ఎంపికైనట్లు పిఇటి వి.నరేష్ తెలిపారు.ఈ గురువారం మెదక్ జిల్లా శివంపేట మండలం గోమారం జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన (సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి) జోనల్ స్థాయిలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థినిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్, పిఈటి నరేష్, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్, ధర్మాజీపేట 7, 8, 9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి ప్రత్యేకంగా అభినందించారు.

అథ్లెటిక్స్ ద్వారా ఆరోగ్యంతో పాటు బంగారు భవిష్యత్తు



నవతెలంగాణ-సిద్దిపేట

అథ్లెటిక్స్ ద్వారా ఆరోగ్యంతో పాటు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, డివైఎస్ఓ నాగేందర్‌లు అన్నారు. స్థానిక స్టేడియంలో సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అండర్ 14, 16,18,20 కేటగిరిలో బాలబాలికల వేరువేరు విభాగంలో ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అథ్లెటిక్స్ ద్వారా బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకట స్వామి గౌడ్ , టెన్నికోయిట్ జిల్లా అధ్యక్షుడు కాటం శ్రీనివాస్, రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడకంచి ఉప్పలయ్య, ఎస్‌జీఎఫ్ అండర్ 19 కార్యదర్శి సమ్మయ్య , జిల్లా హ్యాండ్ బాల్ ఉపాధ్యక్షులు కనకయ్య, శిక్షకులు కృష్ణ కుమార్, నిశాంక్ గౌడ్, భాస్కర్ గౌడ్, లీలా ఆనంద్, ఫిజియో మహేష్, సంతోష్, ప్రవీణ్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు అండర్ -14 బాలబాలికల విభాగంలో తేజస్విని, మౌనిక, రాహుల్, అరవింద్, గణేష్, దీక్షిత, అండర్ -16 బాల బాలిక విభాగంలో అజయ్, అక్షిత, విష్ణువర్ధన్, నందు, సిరి, హారిక, అండర్- 18 బాల బాలికల విభాగములో బి నిఖిల్ యాదవ్, జి రణధీర్, అజయ్, అండర్- 20 బాల బాలికల విభాగంలో తుల్జారాం, అభిషేక్, ఇంద్రాణి, ఈశ్వర్, సాయిలు ఎంపికైనారని జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకటస్వామి గౌడ్ తెలిపారు. వీరు ఈనెల 26, 27న సూర్యాపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నర్మెట విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-నంగునూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం మెదక్ జిల్లా గోమారంలో నిర్వహించిన జోనల్ స్థాయి (సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి) వాలీబాల్ పోటీలలో నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అండర్- 17 బాలికల విభాగం ద్వితీయ స్థానంలో నిలవడానికి 9వ తరగతి చదువుతున్న చేర్యాల వైష్ణవి, పదవ తరగతి చదువుతున్న బందారం వర్ష కృషి చేశారు. బందారం వర్ష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 19 నుంచి 21 వరకు మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్‌లో జరగనున్నాయి. అండర్-14 బాలికల విభాగం కూడా ద్వితీయ స్థానంలో నిలిచారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న పిల్లి శిరీష, బొజ్జ షైనీ, గుండెలి వైష్ణ, ఏడవ తరగతి చదువుతున్న పిల్లి శివాని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయికి 9వ తరగతి చదువుతున్న పిల్లి శిరీష, 7వ తరగతి చదువుతున్న పిల్లి శివాని ఎంపికయ్యారు. వరంగల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు క్యాతం రాజ్ కుమార్ తెలియజేశారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు క్యాతం రాజ్ కుమార్, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జి ఎంఈఓ తగిరెడ్డి దేశి రెడ్డి, ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అజీజ్ పాషా, ఎంపీటీసీ శనిగరం బాబులు అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఎంపిక కావాలని సూచించారు.

హుస్నాబాద్‌లో బీఎస్పీ నుంచి ఏకానందం పోటీ ?



నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్‌లో బీఎస్పీ నుండి ఏకానందం పోటీ చేయనున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. హుస్నాబాద్‌లో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ నుండి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. బీజేపీ నుంచి ముగ్గురు నేతలు టికెట్ తెచ్చుకునే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం. కాగా బీఎస్పీ సైతం హుస్నాబాద్‌లో ఎవరిని తీసుకోవాలనే ఉద్దేశ్యంలో ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా బలమైన నేత కోసం అన్వేషిస్తోందని చెప్పవచ్చు. హుస్నాబాద్‌లో బహుజన రాజ్య స్థాపన లక్ష్యంగా బహుజన సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా ఏకానందం పోటీలో ఉంటున్నట్లు ఊహాగానాలు వెల్లువెత్తు తున్నాయి. అలాగే పలు మండలాల నుండి ఇతర నేతలు, మాజీ రాజకీయ నాయకులు గతంలో చేసిన అనుభవాలను పార్టీకి తెలుపుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఉల్లెంగుల సేవా ట్రస్ట్ పేరిట సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో ఆదరణ పొందుతున్న ఏకానందంకు టికెట్ కేటాయించనున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎవరికి టికెట్ ఇస్తారనేది వేచిచూడాల్సిందే.

అధికార పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలా ?

- అభివృద్ధిని మరిచి ఆర్భాటాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు
- సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-కోహెడ

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలను కేటాయిస్తున్నారని సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో 40 సంవత్సరాలు సీపీఐ సుదీర్ఘ పోరాటం చేసిందని, వరద కాలువతో పాటు గండిపల్లి గౌరవెల్లి ప్రాజెక్టులను నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి హుస్నాబాద్‌లో శంకుస్థాపన చేయించినట్లు తెలిపారు. అనంతరం దాని కొనసాగింపే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేసిందని గొప్పలు చెప్పుకుంటుందని నేటికీ గౌరవల్లి ప్రాజెక్టులో ముంపున గురైనటువంటి బాధితులకు న్యాయం జరగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో దేశంలో బీజేపిని, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించేందుకు ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు, మేధావులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ నిర్ణయం మేరకు కార్యకర్తలంతా పట్టుదలతో కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ముంజ గోపి, జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుట్ల శంకర్, కిష్టాపురం లక్ష్మణ్, జిల్లా నాయకులు వేల్పుల శ్రీనివాస్, ఆయా గ్రామశాఖ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సారే గెలుస్తారు.. సర్కారే తెస్తారు

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

సారే గెలుస్తారు..సర్కారే తెస్తారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారని లక్ష మెజార్టీకి తక్కువ రాదని ఆయన పేర్కొన్నారు. మూడోసారి కూడా అధికారం వస్తుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల సైన్యం క్షేత్రస్థాయిలో సీఎం కేసీఆర్ విజయానికి నడుం బిగించినట్లు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఐకమత్యంగా ఉండి పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావడానికి కసరత్తు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ బీజేపీ అభివృద్ధిలో పోటీ పడకుండా ఎన్నికల్లో పోటీ చేయడానికి కాలు దువ్వుతున్నాయన్నారు.

అక్కన్నపేటలో ఆధారాలు లేని డబ్బు సీజ్

- రూ.1.30 లక్షలు స్వాధీనం



నవతెలంగాణ-అక్కన్నపేట

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్కన్నపేట మండల కేంద్రంలో ఎస్సై తాండ్ర వివేక్ శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే గోరంతల రజనీకాంత్ తండ్రి కొమురయ్య, జనగామ జిల్లా నర్మెట మండలానికి చెందిన వ్యక్తి, హుస్నాబాద్‌కి వస్తున్న వాహనాన్ని ఎస్సై తనిఖీ చేశారు. ఆ వాహనంలో ఉన్న రజనీకాంత్ అనే వ్యక్తి వద్ద లక్ష 30 వేల నగదు ఉండగా, ఆ డబ్బుకు సంబంధించిన రిసిప్ట్ ఎస్సై అడగడంతో ఆయన చూపించలేదు. వెంటనే ఎస్ఐ వివేక్ ఆ డబ్బు స్వాధీనం చేసుకొని, ఎఫ్ఎస్‌టిటీం ఇన్చార్జ్ దేవేంద్రకు సమాచారం ఇవ్వగా ఆమె వెంటనే అక్కడికి చేరుకొని, పంచనామా నిర్వహించి అట్టి డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. రజనీకాంత్ సరైన ఆధారాలు చూపిస్తే తిరిగి ఇస్తామని దేవేంద్ర తెలియజేశారు. ఈ డబ్బులను పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని ఆమె అన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-నంగునూరు



రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేసి బీజేపీ జెండా ఎగురవేయాలని కర్ణాటక మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పాటిల్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బెదురు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. ప్రజలను పార్టీకి చేరువచేయడం, గ్రామాల్లో పార్టీ బలోపేతం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వాసర యాదమల్లు, నారాయణ, వెంకటరెడ్డి, రవి, సతీష్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రమేష్ రెడ్డి, స్వామి, అనిల్ తిరుపతి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-మిరుదొడ్డి



ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఫ్లయింగ్‌స్క్వాడ్ మల్లేశం తెలిపారు. వాహనాల్లో మద్యం, డబ్బులను నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మిరుదొడ్డి మండలంలోని పలు గ్రామాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. రూ.50 వేలకు పైబడి ఎవరైనా డబ్బులు తీసుకువెళ్తే ఎన్నికల నిబంధనల ప్రకారం డబ్బులను సీజ్ చేస్తామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా మద్యం, డబ్బులతో పాటు వస్తువులను ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.

ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మరు

నవతెలంగాణ-గజ్వేల్



ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజిత గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమె ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలు వచ్చినప్పుడే గ్రామాల్లో కనిపిస్తారని బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉంటారన్నారు. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో భారీ మెజార్టీ తీసుకొస్తామని ఆమె పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు నాయకత్వంలో పనిచేసి మంచి మెజార్టీ తీసుకొస్తామన్నారు.

ఆయిల్ పామ్ పంటల పరిశీలన

నవతెలంగాణ-మర్కుక్



అయిల్ పామ్ పంటలపై మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన రైతు సంజీవ రెడ్డి , ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతు అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ఆయిల్‌ఫామ్ కన్సల్టెంట్ డాక్టర్ బి.ఎస్ రావు అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత వంటనూనె పరిశ్రమ అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత నాలుగవ అతిపెద్ద పరిశ్రమ, పామాయిల్‌ను బేకరీ ఉత్పత్తుల తయారీకి, గృహ అవసరాలకు వినియోగిస్తున్నరని తెలిపారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. వాతావరణాన్ని బట్టి మొక్కల పాదులలో తగినంత తేమ ఉండేలా నీరు అందించాలని, నీటి కొరత వలన ఆకుల ఉత్పత్తి తగ్గి పెరుగుదల సన్నగిల్లి తదుపరి కాలంలో ఎక్కువ మగ పుష్పాలు వచ్చి తద్వారా దిగుబడి తగ్గిపోతుందని సూచించారు.8 సంవత్సరాల తరువాత తోక మిరియాలు వంటి అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, ములుగు డివిజన్ ఎస్.అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి,ఆయిల్ ఫెడ్ అధికారులు శంకర్, విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

ముత్యంరెడ్డి లక్ష్య సాధన కోసం కృషి

- 103 రోజులు 147 గ్రామాల్లో దుబ్బాక ఆత్మగౌరవ పాదయాత్ర

నవతెలంగాణ-దుబ్బాక



దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధే తప్పా 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో దుబ్బాకలో అభివృద్ధి జరిగిందేమి లేదని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకట్ స్వామి గౌడ్ విమర్శించారు. ముత్యం రెడ్డి లక్ష్యసాధన కోసం కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన "దుబ్బాక నియోజకవర్గ ఆత్మగౌరవ యాత్ర" 147 గ్రామాల్లో 103 రోజుల పాటు కొనసాగిందని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిని, బీఆర్ఎస్ పాలనలో దుబ్బాకకు జరుగుతున్న అన్యాయాన్ని , కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను ఇంటింటా వివరిస్తున్నారని తెలిపారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఉప ఎన్నికల్లో ఓడినా మూడేళ్లుగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. ముత్యంరెడ్డి లక్ష్యసాధనకు కృషి చేస్తున్న చెరుకు శ్రీనివాస్ రెడ్డిని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

సతీష్ అన్నకే తమ మద్దతు

- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ బీజేపీ నాయకులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై సతీష్ అన్నకే తమ మద్దతు అని కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సైదాపూర్ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నుంచి పుట్ట శ్రీనివాస్, రాయిశెట్టి అజయ్, శ్రీకాంత్, మహేష్, రమేష్ తిరుపతి, శ్రీనివాస్, స్వామి, శ్రవణ్ కుమార్‌తో పాటు 50 మంది యువకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఒకప్పుడు మెట్ట ప్రాంతమని, ఇప్పుడు హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా మారిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదినాభివృద్ధి చెందిందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రానికి చెందిన తులసి లక్ష్మి (65) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ భాస్కర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పాపొల్ల రాజు తదితరులున్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఘర్షణ
- ఎంపీపీ,మండల అధ్యక్షులు చేతులు కలిపిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మద్దూరు

ఈనెల 16న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట మండల కేంద్రాలలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అవ్వడం ఖాయమని ఆయన అన్నారు. ఈ నెల 16న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అంతకుముందు మద్దూరు మండల కేంద్రంలో నిర్వహించే కార్యకర్తల సమావేశంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వర్గీయుల మధ్య ప్రోటోకాల్ వివాదం తలెత్తడంతో ఒక్కసారిగా సభా ప్రాంగణం ఘర్షణ వాతావరణం తలపించింది. రెండు వర్గాలుగా మీరు ఉంటే నేను ఇక్కడ మాట్లాడలేనని, మీరు అందరూ కలిసి పని చేస్తేనే నేను ఈ సభలో మాట్లాడతానని సమావేశానికి హాజరైన పల్లా రాజేశ్వర్ రెడ్డి చెప్పడంతో నాయకులంతా మేమంతా కలిసే పని చేస్తామని చెప్పడంతో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, చేతులు కల్పించారు. ఇన్ని రోజులు రెండు వర్గాలుగా ఉన్న నాయకులంతా కలిసి పనిచేసి జనగామ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరేయాలని ఆయన సూచించారు.



ఈ కార్యక్రమంలో దూల్మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఖజా ఆరిఫ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగా భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు పుట్ట వెంకటరమణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-రాయపోల్





జిల్లాలో రాబోయే శాసనసభ సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజాప్రతినిధులు ప్రజలందరూ సహకరించాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలో జరిగే రాష్ట్ర శాసనసభ సార్వత్రిక ఎన్నికలకు గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని యాజమాన్యానికి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతి, వైద్య బృందం, వృద్దులకు వికలాంగుల కోసం చక్రాల కుర్చీలు ఏర్పాటు చేయాలని అలాగే మెట్లు ఎక్కలేని వారికి కోసం ర్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన భారత పౌరులందరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటర్ లీస్టులో ఏదైనా సవరణలు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దివ్య, ఎంపీడీవో మున్నయ్య, ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఆర్ఐ భాను ప్రసాద్, సర్పంచ్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు రాధ, భాగ్యలక్ష్మి, బీఎల్వోలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జీఓలను తెచ్చిన ఘనత పిఆర్‌టియుదే

- శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

ఉపాధ్యాయుల, విద్యార్థుల, పాఠశాలలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం అనేక జీఓలను తెచ్చిన ఘనత పీఆర్‌టీయూ సంఘానిదేనని శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా పిఆర్‌టియు శాఖ సర్వసభ్య సమావేశ జిల్లా అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర శర్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత 52 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తూ, ఉపాధ్యాయుల కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఏకైక సంఘం పీఆర్‌టీయూ అని అన్నారు. గత 20 సంవత్సరాల కింద కౌన్సిలింగ్ విధానం తీసుకొచ్చామని, ఎన్ని అడ్డంకులు వచ్చినా, కేసులు ఎదురైనా బదిలీలు, పదోన్నతులు చేయాలని కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం ఆలోచించే ఏకైక సంఘం పిఆర్టియు మాత్రమేనని, విద్యారంగ పరిరక్షణకు ఏమి కావాలో పిఆర్టియు ముందుగానే ఆలోచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



నాయకులు పంతం వెంకటరాజు, సత్యనారాయణ రెడ్డి, లక్కిరెడ్డి విజయ సుధాకర్ రెడ్డి, ఆస లక్ష్మణ్, కే నరసింహారెడ్డి, రవీంద్ర కుమార్, శ్రీనివాసరావు, తిరుపతిరెడ్డి, అమర్నాథ్ రావు, రవీందర్ రెడ్డి, మలారెడ్డి, నీలం శ్రీనివాస్, పాతూరి సుజాత, పాతూరి రమాదేవి, మాధవి, పద్మ అనిల్‌కుమార్, పాల్గొన్నారు

ఎన్‌సీసీ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్గనైజేషన్

- గజ్వేల్ బాయ్స్ హబ్‌లో 12 రోజుల శిబిరం
- కల్నోల్ సునీల్ అబ్రహం





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎన్ సీసీ అనేది ప్రపంచంలో యూనిఫామ్ కలిగిన అతిపెద్ద ఆర్గనైజేషన్‌గా గుర్తింపు పొందిందని కల్నోల్ సునీల్ అబ్రహం అన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ బాయ్స్ హబ్‌లో ఎన్‌సీసీ క్యాండిడేట్లకు శిబిరం నిర్వహణపై వివరించారు. గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాయ్స్ హబ్‌లో ప్రారంభమైన ప్రత్యేక జాతీయ శిబిరానికి వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన కాడెట్లు క్యాంపులో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ పన్నెండు రోజుల శిక్షణ శిబిరంలో మన తెలంగాణ పర్యాటక సందర్శనలో భాగంగా ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్,శిల్పారామం, మెదక్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీ, గోల్కొండ ఆర్ట్ సెంటర్, రామోజీ ఫిల్మ్ సిటీ, హకీమ్‌పేట ఏయఫ్ స్టేషన్ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో నిర్వహించబోయే క్రీడా, సాంస్కృతిక పోటీల టీమ్‌ల ఎంపికను డ్రా పద్ధతి ద్వారా యన్ సీ సీ ఆఫీసర్ ల సమక్షంలో నిర్వహించారన్నారు. ఈ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు నిర్వహణకు తెలంగాణా రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవాలన్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 300 యన్ సీ సీ కాడెట్లు, 15 మంది యన్ సీ సీ ఆఫీసర్లు, 10 పీ ఐ స్టాఫ్ హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ డాక్టర్ భవాని, లెఫ్టినెంట్ డాక్టర్ మనోజ్ లు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌దే విజయం

నవతెలంగాణ-మర్కుక్



రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి రానున్న ఎన్నికల్లో విజయం సాధించి, బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని యాదవ మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శి పత్తి వెంకటేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు పేద వర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధి దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిందని, రానున్న ఎన్నికల్లో యాదవులం బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటామన్నారు. బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ 62 ఏళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తించాలని ఇంకా అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు.

ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

- జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి సయ్యద్ షౌకత్ అలీ



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి సయ్యద్ షౌకత్ అలీ అన్నారు. టీపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు అభినందన సభను జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమోషన్లు పొందిన ప్రధానోపాధ్యాయులు ఆయా ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు పనిచేయాలని, బాధ్యతతో పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం నిరంతరం పాటుపడాలని, విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాస్ రెడ్డి, జె.ప్రభుదాస్, నర్సింహారెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యస్ కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొనమల్ల రాములు, రాష్ట్ర కౌన్సిలర్స్ జమీర్ మొహియుద్దీన్ , జె. విష్ణువర్ధన్, జి.జానకి రాములు, ఆర్ పద్మయ్య, బి. రాజులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.సత్యనారాయణ, నరేందర్, జిల్లా కార్యదర్శులు యండి మహమూద్, ఆర్ మల్లేశం, జి.శివాజి, సత్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అపోలో కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ వేముల అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎక్కడైనా దేవుడిని పూలతో పూజిస్తారు కానీ మన తెలంగాణలో మాత్రమే పూలనే దేవతలుగా పూజించే గొప్ప సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి తొమ్మిది రోజులు పిల్లలు సంబరంగా, పెద్దలు సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మ ఆట, పాటలతో తెలంగాణ ఆవిర్భావంలో బతుకమ్మ భాగస్వామి అయ్యిందన్నారు. కళాశాల ఆధ్యాపకబృందం మమత, ప్రవీణ్, రాజేంద్ర ప్రసాద్, అఖిల ఆధ్యాపేకతర బృందం శేఖర్, అరుణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జగదేవపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-జగదేవపూర్



మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీలో శుక్రవారం సేవాసంగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఎచ్ఐవి స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాసంగం ప్రాజెక్ట్ మేనేజర్ జ్యోతిసిబ్బంది విజయలక్ష్మి, పూర్ణిమ, నవనీత, ప్రమీల, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జననీ సీడ్స్ పత్తి రైతు క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-గజ్వేల్



మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో దేవన్నగారి ప్రభాకర్ అనే రైతు పొలంలో జననీ సీడ్స్ వారి జై కిసాన్ బిజీ 2 రకము పత్తి విత్తనాలు 2 ఎకరాల్లో విత్తి సాగుచేశారు. శుక్రవారం రైతు క్షేత ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శన పరిశీలనకు వివిధ గ్రామాల నుంచి రైతులు 300 మందికి పైగా పాల్గొని పత్తి చేనును తిలకించారు. జైకిసాన్ బిజీ పత్తి రకం కాయలు లావుగా ఉండి దగ్గర దగ్గరకు ఉండి చెట్టుకు చెట్టు 60 నుండి 70 కాయలు ఉన్నాయని రైతులు అన్నారు. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా కంపెనీ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వరరావు పాల్గొని రైతులకు వివరిస్తూ జై కిసాన్ బిజీ2 వల్ల అధిక దిగుబడులు వస్తాయని, పత్తి తీయుట సులువుగా ఉంటుందని చెప్పారు.జై కిసాన్ అధిక బరువు కాయలు కలిగి వుండి అన్ని రకాల నెలల్లో సాగుగుకు అనుకూలమని తెలిపారు. పత్తిలో అధిక దిగులు పొందాలంటే జననీ సీడ్స్ వారి విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందుతారు అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిస్ట్రిబ్యూటర్ శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రం ప్రొపరేటర్ గోలి సంతోష్ కుమార్ ,కంపెనీ ఆర్ఎం వాస శంకర్ రావు, ఏరియా మేనేజర్ నీరుడి కనకయ్య, కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది

- ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



సమాజంలో చిన్నతనం నుంచి విద్యార్థి దశలో విద్య బుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని కేజేఆర్ గార్డెన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను నేర్పి సమాజంలో మంచి పౌరులుగా, భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాల్లో స్థిరపడటానికి తోడ్పడేవారన్నారు. తల్లిదండ్రుల తర్వాత అంతటి పాత్ర ఉపాధ్యాయులు పోషిస్తారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సందడిగా క్రీడోత్సవాలు షురూ

నవతెలంగాణ-మిరుదొడ్డి



చదువుతో పాటు ఆటల్లోనూ విద్యార్థులు రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సెక్రటరీ నవీన్ నికొలస్ ఆకాంక్షించారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం అల్వాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల మైదానం ఆవరణలో సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు చెందిన 12 గురుకులాల 1020 విద్యార్థులు పాల్గొనే జోనల్ మీట్ ఉత్సవాలను జాయింట్ సెక్రటరీ అనంత లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలలో ఆవశ్యకత తెలియజేస్తూ విద్యార్థుల్లో జోష్ నింపేందుకు క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. క్రీడలతో మానసిక ప్రశాంతత పాటు శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. వివిధ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు పథకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఓ నిర్మల, ప్రిన్సిపల్స్ ధనలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పేరుతో దళిత బంధును అడ్డుకోవడం సరికాదు

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

నవతెలంగాణ-మిరు దొడ్డి



తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న దళిత బంధు పథకాన్ని ఎన్నికల కోడ్ పేరుతో దుబ్బాక నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు అడ్డుకోవడం సిగ్గుచేటని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, కేరింగ్ సిటిజన్ కలెక్టివ్ జిల్లా కోఆర్డినేటర్ సుకూరు ప్రవీణ్, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అదేవిధంగా సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ మానకొండూరు జనగామ నియోజకవర్గాలలో దళిత బంధు యధావిధిగా అమలవుతుంటే దుబ్బాక నియోజకవర్గం లో మాత్రం ఇక్కడ ప్రతిపక్ష ప్రజాప్రతినిధి అడ్డుకోవడం తగదన్నారు. రెండవ దశ దళిత బంధు పథకం అమలులో ఇప్పటికే దుబ్బాక నియోజకవర్గం వెనుకంజులో ఉందన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే దళిత బంధు పథకం యధావిధిగా అమలు అయ్యేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రస్తుతమిస్తున్న 10 లక్షలు పౌల్ట్రీ ఫారం తదితర పథకాలకు సరిపోవడం లేదన్నారు. అందువల్ల పది లక్షల నుంచి 25 లక్షలకు పెంచాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో దళిత నాయకుల బాల నర్సు పాకనాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ గడ్డ..కేసీఆర్ అడ్డా

- ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్

నవతెలంగాణ-మర్కుక్



గజ్వేల్ గడ్డ సీఎం కేసిఆర్ అడ్డా అని, గజ్వేల్ గడ్డపై మోడీ అయిన, ఈటెలైన పోటీ చేస్తే డిపాజిట్ గల్లంతవడం ఖాయమని ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. దామరకుంటలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏన్నడు లేని విధంగా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. గజ్వేల్ నియోజక వర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగిందన్నారు. దేశంలోనే గజ్వేల్ నియోజకవర్గం రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఈటెలనే కాదు, జేజమ్మ వచ్చిన డిపాజిట్ దక్కదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు వెంకటేష్, సంఘం నర్సింలు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మహేష్, నాయకులు మేర కృష్ణ, సాయి కుమార్ గౌడ్, లతీఫ్, తదితరులున్నారు.

అంగన్‌వాడీలలో పౌష్టికాహారం

నవతెలంగాణ-మర్కుక్



అంగన్‌వాడీలలో మెను ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని ఎంపిటిసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దామరకుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అంగన్‌వాడీలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాలు గర్భిణీలు, బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య, వార్డు సభ్యులు సంఘం నర్సింలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, అంగన్వాడి అంబా బాయ్, జ్యోతి, తదితరులున్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-మిరు దొడ్డి



ధర్మారం గ్రామానికి చెందిన ఇద్దరు వార్డు మెంబర్లు పిట్ల రవి, బోయినీ యాదగిరి ఆధ్వర్యంలో 20 మంది బీఆర్ఎస్ నాయకులు, గ్రామ యువకులు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధ్వర్యంలో బీజేపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే బీజేపీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం మిరుదొడ్డి మండల కేంద్రనికి చెందిన 20 మంది రైతులు యువకులతో సాన తిరుపతి, మొగుళ్ళ బీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరాజు , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.